సూర్య 18 వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

సంపుటి 18 | సంచిక 105
బుధవారం | 5 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.అష్టమి తె.3.13, భరణి రా.11.20, వర్జ్యం ఉ.9.54 నుంచి 11.24 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.51 నుంచి 12.36 వరకు

# లెక్క ఎక్కడ తప్పింది?



## 61 శాతంపైగా రావలసిన బీసీలు 46.3 శాతానికి ఎలా తగ్గారు

- గత ప్రభుత్వం 26 కులాలు ఓసి లో కలపడంతోనే ఓసిల శాతం పెరిగిందా?
- ప్రభుత్వంపై బీసీ మేధావుల అనుమానం
- బీసీలు తగ్గి ఓసీలు పెరగడంపై బీసీ సంఘాల ఆగ్రహం
- బీసీలు తగ్గడంపై అనుమానం వ్యక్తం చేస్తున్న ప్రతిపక్షాలు
- మా హయాంలో ఒకేరోజు సర్వే చేస్తే 61 శాతం బీసీలు 45 రోజులు సర్వే చేస్తే 43.3 ఎలా వస్తుందన్న కేటీఆర్
- కుల గణనపై బిఆర్ఎస్ విమర్శలకు బిజెపి మద్దతు
- ఏఐ టెక్నాలజీతో సర్వే చేయాలన్న ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ




జనాభా దామా షా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల లో రిజర్వేషన్లు కల్పించే లక్షంతో రాష్ట్ర ప్ర భుత్వం సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాధిపై నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే నివేదిక ప్రభుత్వానికి అందింది. ఈ అం శంపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆదివారం నివేదికను అందజేసింది. దీనిపై చర్చించిన అనంతరం ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్టు మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన బీసీ గణన సర్వే తప్పులు తడకగా కనిపిస్తోంది. *2014* ప్రభుత్వ హాయంలో ఒకేరోజు సర్వే నిర్వహించగా *61* శాతం బీసీల లెక్క తేలగా సుమారు నెలన్నర సర్వే చేసి *46.3* శాతం ఎలా వస్తుందని అనుమానాలు తలెత్తుతున్నాయి. పదేళ్ల క్రితమే *61* శాతం బీసీల జనాభా ఇటీవల ప్రభుత్వం చేసిన సర్వే కు చాలా తేడా ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీల లెక్కపై మరోసారి పునర్ సమీక్షించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం చేసిన సర్వేను ఒకవైపు బీసీ సంఘాలు మేధావులు రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నప్పటికీ మంగళవారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం చేసిన సర్వే ఆధారంగా బీసీ జనగణన లెక్కలు తేల్చింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇటు బీసీ సంఘాలు మేధావులతో పాటు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఎదురుకోక తప్పడం లేదు.



6 లో

## నేడే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

- 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్
- ఓటు హక్కును వినియోగించుకోనున్న 1.56 కోట్ల మంది ఓటర్లు

7 లో

## రూపాయి పతనం ఎవరికి లాభం? ఎవరికి నష్టం?

రూపాయి విలువ ఊహించని స్థాయిలో పడిపోవడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయ అంశంగా మారింది. ముఖ్యంగా ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెక్సికో, కెనడా, చైనా వంటి దేశాలపై టారిఫ్ లు విధించడం రూపాయి క్షీణతకు కారణమని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- సెన్సెక్స్ 1,397 పాయింట్లు అప్
- అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు
- 378 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 4.76 శాతం లాభపడ్డ ఎల్ అండ్ టీ

## సరికొత్త విధానాలతో ఆదాయాలు పెంచండి

- పన్ను ఎగవేతలు ఉండకూడదు, అలా అని వ్యాపారులపై వేధింపులు వద్దు
- ఆదాయార్జన శాఖల్లో పనితీరు మెరుగుపడాలి ఫలితాలు కనిపించాలి
- పీ4 విధానంపై ప్రజల అభిప్రాయాల సేకరణకు పోర్టల్
- అధికారులకు ఏపీ సీఎం బాబు నిర్దేశం



2 లో

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రం మళ్లీ కోలుకుని అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలు చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్థవంత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## పేదల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాం

- పదేళ్ల పాలనలో 25 కోట్ల మంది పేదరికాన్ని జయించారు
- ఆయుష్మాన్ భారత్ పథకంతో పేదలకు రూ. 1.20 లక్షల కోట్లు ఆదా
- డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం
- మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం
- ఐదేళ్లలో 12 కోట్ల మందికి తాగునీటి వసతి కల్పించాం
- త్వరలో పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంలో ప్రధాని మోడీ ప్రకటన



6 లో

## అంతా ఇంతే!




ఇకనైనా అసెంబ్లీకి వెళ్దాం పదండి సార్

## నా జన్మ ధన్యం

### ఏ సీఎంకు దక్కని అవకాశం నాకు దక్కింది

- కులగణన సర్వే నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ భావోద్వేగం
- రాజకీయాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి
- అన్ని పార్టీలూ బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని విజ్ఞప్తి
- 15 శాతం రిజర్వేషన్‌ను సిఫార్సు చేసిందని వెల్లడి

తెలంగాణలో రాజకీయంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు *42* శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు *42* శాతం సీట్లు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



3 లో

## ఎమ్మెల్యేలకు నోటీసులతో బీఆర్ఎస్ అలర్ట్



3 లో

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు వచ్చాయి. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి మంగళవారం నోటీసులు ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో అసెంబ్లీ కార్యదర్శి ఆ ఎమ్మెల్యేలకు నేడు నోటీసులు ఇచ్చారు. వివరణ ఇచ్చేందుకు ఫిరాయింపు ఎమ్మెల్యేలు సమయం కావాలని కోరారు.

## కుల గణన సర్వే చేపట్టాలి : షర్మిల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు.



2 లో

## సమిష్టి కృషితోనే రాష్ట్రానికి మేలు



2 లో

### రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్

కలిసికట్టుగా ఉండటం వల్లే విశాఖ స్టీల్ ను కాపాడు కోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇకముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలు మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



# స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది : శ్రీనివాస్ వర్మ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ స్టీల్ ప్లాంట్ పై పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే ఉద్దేశంతోనే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించినట్లు లోక్ సభ సాక్షిగా కేంద్ర మంత్రి తెలిపారు. జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై లోక్ సభలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, జనసేన ఎంపీ బాలశౌరి ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర మంత్రి భూపతి రాజు క్లారిటీ ఇచ్చారు. ప్లాంట్‌ను కాపాడేందుకే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఆమోదించినట్లు ఆయన స్పష్టం చేశారు. సంస్థని రక్షించుకోవాలనే ఆలోచనతోనే కేంద్రం వేల కోట్ల ప్రకటించి ముందడుగు వేసినట్లు చెప్పుకొచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, మొత్తం అప్పులు, బకాయిలు, రుణాలు సహా రూ.38,965 కోట్ల నష్టాల్లో సంస్థ ఉందని కేంద్రమంత్రి భూపతిరాజు వెల్లడించారు. ఉద్యోగులకు జీతాలు చెల్లింపులోనూ సంస్థకు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉద్యోగులకు కొద్దిమేర మాత్రమే వేతనాలు చెల్లించినట్లు ఆయన చెప్పారు. 2024 ఏప్రిల్, డిసెంబర్ మధ్య సంస్థ రూ.12,615 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిందని, అయినా రూ.3,943 కోట్ల నష్టాన్ని చవిచూసిందని కేంద్రమంత్రి వెల్లడించారు. సంస్థ గురించి ఆందోళన చెంది, దాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక ప్యాకేజీతో చర్యలు చేపట్టినట్లు భూపతిరాజు చెప్పుకొచ్చారు.

# సరికొత్త విధానాలతో ఆదాయాలు పెంచండి

**● పన్ను ఎగవేతలు ఉండకూడదు...అలా అని వ్యాపారులపై వేధింపులు వద్దు ● ఆదాయార్జన శాఖల్లో పనితీరు మెరుగుపడాలి ఫలితాలు కనిపించాలి ● పీ4 విధానంపై ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణకు పోర్టల్ ● ఉగాది నుంచి పీ4 విధానం అమలు ● అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రం మళ్లీ కోలుకుని అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలు చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్థవంత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ పనితీరుతో, సాధారణ లక్ష్యాలతో రొటీన్‌గా పనిచేస్తే ఫలితాలు రావని...వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సిఎం అన్నారు. టెక్నాలజీ వాడకం ద్వారా రెవెన్యూ ఆర్జనలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెంచాలని సిఎం సూచించారు. వాణిజ్య పన్నుల విభాగంలో పన్ను ఎగవేతలపై అధికారులు చెప్పిన అంశాలపై సిఎం మాట్లాడుతూ....ఏ ఒక్కరూ పన్ను ఎగవేతకు పాల్పడకుండా చూడాలన్నారు. అలా అని వ్యాపారులను వేధింపులకు గురి చేయవద్దని సిఎం సూచించారు. వనరులు, ఆదాయ వృద్ధిపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

**ఇప్పటికే గాడిన పడాలి**

సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు ఆర్థిక వనరులు ఎంతో కీలకమని...దీన్ని దృష్టిలో పెట్టుకుని రోజువారీ ప్రోగ్రెస్ చూపేలా ఆదాయార్జన శాఖల్లో అధికారులు పనిచేయాలని సిఎం సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని....ఆదాయం కోసం ప్రజలపై అదనంగా భారం మోపలేమని... ఆదాయార్జనలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడం మినహా మరొక మార్గం లేదని సిఎం అన్నారు. కేంద్రం నుంచి నిధుల విషయంలో నిరంతరం సంప్రదింపులు జరువుతున్నానని, 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను కలిసి గంటా 45 నిమిషాల పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించానని, ఈ తపనంతా రాష్ట్రం కోసమేనని సిఎం అన్నారు. అధికారులు కూడా దీన్ని అర్థం చేసుకుని పనిచేయాలని సిఎం సూచించారు.

**రాష్ట్ర రెవెన్యూ ఆదాయం అంచనా రూ.1,02,154 కోట్లు:**

రెవెన్యూ రాబడులపై అధికారులు సీఎంకు ప్రజెంటేషన్ ఇచ్చారు. 2023-24 సంవత్సరానికి వాణిజ్య పన్నుల విభాగంలో మొత్తం రూ.41,420 కోట్లు రాగా...ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.41382 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ విభాగంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో వృద్ధి ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విధంగా గతేడాదితో పోల్చితే నూతన ఎక్సైజ్ విధానం కారణంగా ఈ శాఖలో ఆదాయం పెరుగుతుందని అధికారులు వివరించారు. ఇకపోతే మైనింగ్ శాఖలో ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రెవెన్యూ పెరగలేదని అధికారులు వివరించారు. కోర్టు కేసుల పరిష్కారం, అనుమతుల మంజూరు వంటి చర్యల ద్వారా మైనింగ్ శాఖలో ఆదాయాన్ని పెంచాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి ఉన్న మైనింగ్ వనరుల దృష్ట్యా...ఈ విభాగంలో అత్యధిక ఆదాయం రావాలని సిఎం అన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి వ్యాట్, జీఎస్టీ, ఎక్సైజ్, వృత్తి-వాణిజ్య పన్నుల ద్వారా వచ్చే ఆదాయం స్వల్పంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మొత్తంమ్మీద 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రూ.1,02,154 కోట్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. ఆదాయార్జన విషయంలో ఇకపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తానని...అధికారులు శాఖలను బలోపేతం చేసుకుని ఫలితాలు చూపాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పీ4 విధానంపై ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణకు పోర్టల్** : పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. దీనిపై సమగ్ర విధి విధానాలను రూపొందించేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకునేందుకు ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సచివాయంలో ప్లానింగ్ శాఖపై సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారని....వీరందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చి పీ4 విధానం అమలు చేస్తామని చెప్పారు. ఇదే సమయంలో ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి...వారికి సాయం అందేలా చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన డేటాను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని...అలా ఆసక్తి ఉన్న వారిని స్వయంగా ఆహ్వానించి...ఉగాది రోజున పీ4 కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్ట్నర్‌షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జగన్ వల్లనే రాష్ట్రమంతా సమస్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నేడు ఎక్కడికెళ్లినా సమస్యలు పెద్దఎత్తున కనిపిస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సర్కార్ తీరుతో రాష్ట్రం ఐదేళ్లపాటు అభివృద్ధికి నోచుకోలేకపోయిందని మంత్రి ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత జగన్ తన సొంత జిల్లాను సైతం అభివృద్ధి చేయలేదని, ఇలాంటి వ్యక్తి ఎక్కడా ఉండరని మండిపడ్డారు. కడప జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సవిత ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో జరగని కడప జిల్లా అభివృద్ధిని నేడు చేసి చూపిస్తున్నట్లు మంత్రి సవిత చెప్పారు. జిల్లాలో నీటి సమస్య ఎక్కువగా ఉందని, దానిపై సమీక్ష నిర్వహించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రతి నీటి ప్రాజెక్టు పనులూ ఇప్పుడు చేపడుతున్నామని ఆమె చెప్పుకొచ్చారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులకు నీళ్లు లేని దుస్థితి ఉందని, ఇప్పుడు దాన్నీ పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. డీఆర్సీ రివ్యూ సమావేశంలో భూసమస్యలపై ఎక్కువగా చర్చ జరిగినట్లు మంత్రి సవిత తెలిపారు. భూకబ్జాలకు పాల్పడిన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. భూకబ్జాలపై టాస్క్ ఫోర్స్ వేసి కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత తెలిపారు. పాఠశాలలను సైతం కబ్జా చేసి వాటర్ ప్లాంట్లు నిర్మించారని వాటినీ తొలగిస్తామని చెప్పారు. అన్నీ సమస్యలపైనా జిల్లా రివ్యూ మీటింగ్‌లో చర్చించామని, ఎన్నికల హామీ మేరకు చెప్పిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలూ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, దశలవారీగా వాటినీ పరిష్క రించుకుంటూ వస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో కొత్తపుంతలు తొక్కుతోందని మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో పోలవరాన్ని పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కూట్మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్ కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఈ నెల 6న సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. బడ్జెట్ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి.. అసెంబ్లీ పనిదినాలు, బడ్జెట్ సమర్పణ తేదీలను కేబినెట్ సమావేశంలో నిర్ణయించనున్నారు. ఈసారి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడు వారాలకు పైగా జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కువ్ రోజులు సమావేశాలు నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

## వైభవంగా అరసవెల్లి సూర్యనారాయణ స్వామి వేడుకలు





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీకాకుళం, అరసవెల్లి సూర్యనారా యణ స్వామి ఆలయ లో మంగళవారం తెల్లవారుజామున వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు జిల్లాపై ఉన్న అభిమానంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పిస్తున్నారని, ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్ర నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారని.. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాలతో శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆరోగ్య ప్రదాత దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారన్నారు. ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అరసవెల్లి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేరుస్తామని చెప్పారు. సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కార్యక్రమం చేయాలనే ఆలోచనతో పకడ్బంధిగా చేశామని చెప్పారు.కాగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ప్రభుత్వ చేసిన ఏర్పాట్లపై వారు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారిని గాయని మంగ్లీ, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు తదితరులు దర్శించుకున్నారు. కాగా తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి సందర్భంగా మంగళవారం సప్త వాహనాలపై కోనేటిరాయుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## కర్నూలులో బెంచ్ ఏర్పాటుపై హైకోర్టులో పిల్



అమరావతి ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అలాంటి వేళ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో మంగళవారం ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు అయింది. ఈ వ్యాజ్యాన్ని న్యాయవాదులు తాండవ యోగేష్‌తోపాటు తురగా సాయి సూర్య దాఖలు చేశారు. ఈ పిల్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శితోపాటు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదులుగా న్యాయవాదులు చేర్చారు. జస్వంత్ సింగ్ కమిషన్ నివేదికను పరిశీలనలోకి తీసుకోకుండా ఈ హైకోర్టు బెంచ్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందంటూ సదరు పిల్‌లో న్యాయవాదులు పేర్కొన్నారు. అదే విధంగా భావోద్వే గాలు, రాజకీయ అంశాలను పరిశీలనలోకి తీసుకుని హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయడం న్యాయ, రాజ్యాంగ విరుద్ధమంటూ వారు ఈ పిటిషన్‌లో స్పష్టం చేశారు. అదికాక.. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 31కు ప్రభుత్వ నిర్ణయం వ్యతిరేకమని తెలిపారు.రాజధాని అమరావతిపై హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునకు సైతం ఇది వ్యతిరేకమని ఆ పిల్‌లో న్యాయవాదులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఒకే ఒక్క సీటు ఉండాలని పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఉందని ఈ సందర్భంగా న్యాయవాదులు గుర్తు చేశారు. వర్చువల్ హియరింగ్స్, ఈ ఫైలింగ్స్ వచ్చిన అనంతరం ఇంకా బెంచ్‌లు ఏర్పాటు చేయడం తగదంటూ సదరు పిల్‌లో వారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిల్‌లో న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ పిల్ను బుధవారం విచారించే అవకాశముందని తెలుస్తోంది. మరోవైపు తాము అధికారంలోకి వస్తే.. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని టీడీపీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిలోని పార్టీలు 164 అసెంబ్లీ స్థానాలు గెలుచుకున్నాయి. దీంతో ఎన్నికల హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా నేరవేరుస్తోంది. అందులోభాగంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకే ఇటీవల చర్యలు చేపట్టింది. అందులోభాగంగా వెంటనే చర్యలు చేపట్టాలంటూ ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో జిల్లా కలెక్టర్ ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఇంకోవైపు అందుకు సంబంధించిన పురోగతిపై రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ జిల్లా ఉన్నతాధికారులతో తాజాగా సమీక్షా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. దీంతో మరికొద్ది రోజుల్లో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయనున్నారు.

ఇక గత వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. ఆ క్రమంలో కర్నూలును న్యాయ రాజధానిగా ఆయన ప్రకటించారు. ఆయన ఈ ప్రకటన అయితే చేశారు. కానీ. ఆ దిశగా అడుగులు మాత్రం వేయలేదు. ఇంతలో ఎన్నికలు రానే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ఓటర్లు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు.

## సమిష్టి కృషితోనే రాష్ట్రానికి మేలు

**రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్**



న్యూఢిల్లీ: కలిసికట్టుగా ఉండటం వల్లే విశాఖ స్టీల్ ను కాపాడుకోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇకముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలు మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సమిష్టి కృషితో విశాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ కు నిధులు తెచ్చుకోగలిగామని చెప్పారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న కృషిని లోకేష్ అభినందించారు. అతి తక్కువ కాలంలో విశాఖ స్టీల్ తో సహా అనే సమస్యల పరిష్కారం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని లోకేష్ అన్నారు.

## భవన నిర్మాణ అనుమతులపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు

అమరావతి: సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద ఆంధ్రప్రదేశ్‌లో భవన నిర్మాణ అనుమతులపై రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంత స్థానిక సంస్థలే ఇక నుంచి అనుమతులు ఇచ్చేలా మార్గ దర్శ కాలు జారీ చేసింది. సీఆర్డీఏ మినహా అన్ని చోట్లా అనుమతులు జారీ చేసే అధికారాన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధి నుంచి పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 300 చదరపు మీటర్లు మించని నిర్మాణాలకు స్వయంగా యజమానులే ప్లాన్ ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో మార్పులు చేశారు. ఆర్కిటెక్టులు, ఇంజినీర్లు, టౌన్‌ప్లానర్లు కూడా దరఖాస్తు చేసేలా అవకాశం కల్పిస్తూ మార్గదర్శకాలు విడుదల చేసింది.




# కుల గణన సర్వే చేపట్టాలి : షర్మిల

**● ఆ వలలో పడకండి..సీఎంకు సూచన**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి అని తెలిపారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు ఉన్నారని.. అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయపరిచిన అంశమని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం ఇదే పరిస్థితి ఉంటుందని తాము నమ్ముతున్నామని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. దేశవ్యాప్తంగా జోడో యాత్ర చేశారు. ఈ సందర్భంగా దేశంలో కుల గణన జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. కుల గణన సర్వే చేపడతామని ఆయన ప్రకటించారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరిలో తెలంగాణ వ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టారు. ఆ సర్వే వివరాలను ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సైతం కుల గణన సర్వే నిర్వహించాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## తిరుపతిలో కిడ్నాప్ కలకలం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ కిడ్నాప్ అయ్యారంటూ ప్రచారం జరుగుతోంది.. ఈ మేరకు వైఎస్సార్సీపీ ట్వీట్ చేసింది. తిరుపతిలో వైస్సార్సీపీ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంను కిడ్నాప్ చేశారని... డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో ఓటు వేయకుండా చేసేందుకు సిపాయిని టీడీపీ నేతలు గూండాగిరి చేసి కిడ్నాప్ చేసినట్లు ఆరోపించారు. 45వ డివిజన్ కార్పొరేటర్ అనీష్ భార్య డాక్టర్ మమతను కూడా చేసేందుకు విఫలయత్నం చేశారన్నారు. . తిరుపతి వైస్సరోసీపీ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి డ్రైవర్పై టీడీపీ నేతలు, కార్యకర్తలు దాడి చేశారని ఆరోపించారు. వైఎస్సార్సీపీ, అభినయ్ రెడ్డి బంధువు కౌశిక్ రెడ్డి, టౌన్ బ్యాంకు వైస్ ఛైర్మన్ వాసుదేవ యాదవ్ లపై కూడా కూటమి రౌడీలు దాడి జరిగిందని.. కూటమి నేతలపై ఫిర్యాదు చేస్తే పోలీసులు తీసుకోవడం లేదని వైఎస్సార్సిప్ ఆరోపించింది. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక వ్యవహారంలో రెండు, మూడు రోజులుగా హైడ్రామా నడుస్తోంది. వాస్తవానికి సోమవారం ఉదయం ఎన్నిక కోసం సమావేశం నిర్వహించారు. కానీ కోరం లేక వాయిదా వేశారు.. ఆ స్థానాన్ని దక్కించుకునేందుకు కూటమి, కాపాడుకునేందుకు వైఎస్సార్సీపీ పోటీపడ్డాయి. తిరుపతి కార్పొరేషన్లో 47 డివిజన్లకుగాను గత ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి 46మంది కార్పొరేటర్లు గెలిచారు.. టీడీపీకి ఒక డిప్యూటీ మేయర్ ఉన్న అభినయ్ రెడ్డి పదవికి రాజీనామా చేసే స్థానం దక్కింది. అయితే కార్పొరేషన్లో ఇటీవల ఎన్నికల్లో తిరుపతి నుంచి పోటీచేసి ఓడిపోయిన సంగతి తెలిసిందే. దీంతో డిప్యూటీ మేయర్ పదవికి ఎన్నిక తప్పలేదు... .ఈ క్రమంలో కొందరు వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు కూటమి పార్టీల్లోకి మారారు. ఈ క్రమంలో తిరుపతిలో ఆదివారం, సోమవారం ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయి. కూటమికి చెందిన పార్టీల కార్పొరేటర్లు బస చేసిన హెంటల్ దగ్గరలో ఆదివారం రాత్ర భూమన అభినయరెడ్డి వెళ్లారు.. దీంతో ఉద్రిక్త వాతావరణం కనిపించింది. ఆ తర్వాత సోమవారం అలిపిరి పోలీస్ స్టేషన్లోకి వెళ్లిన అభినయ్ రెడ్డి కార్పొరేటర్ సోదరున్ని బలవంతంగా అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఆ తర్వాత ఎన్నిక కోసం వైఎస్సార్సీపీ కారొపరేటర్లతో వెళుతున్న బస్ ని టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు అడ్డుకోవడంతో గొడవ జరిగింది. ఈ క్రమంలో బస్ అద్దాలు పగలగొట్టి నలుగురు కార్పొరేటర్లను కిడ్నాప్ చేశారని వైసీపీ ఆరోపించింది.

# రాష్ట్ర ప్రజలంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి మంత్రి సారథి

**శ్రీశ్రీశ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పార్థసారథి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆగిరపల్లి మండలం ఆగిరపల్లి గ్రామంలో వేంచి ఉన్న శ్రీ శ్రీ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో రథ సప్తమి వేడుకలు రంగ రంగ వైభవంగా జరిగాయి. స్వామి వారి రథ సప్తమి ఉత్సవాలకు మంగళవారం ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి మొదటిగా గ్రామ ప్రజలు నాయకులు పెద్దలు మహిళలు చిన్నారులు కోలాట భజనలతో భాజా భజింత్రాలతో మేల తాలాలతో బాణా సంచల వెలుగులతో పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు అనంతరం మంత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు అందజేసిన మంత్రి అనంతరం మంత్రి కొలుసు పార్థసారథికి దుశ్శా లువతో పూల దండలతో సన్మానించిన గ్రామ పెద్దలు అనంతరం మంత్రి మాట్లా డుతూ స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా అష్టైస్వర్యాలతో ఆయురారోగ్యా లతో సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారికి ప్రార్థించానన్నారు వచ్చే ఏడాది స్వామి సన్నిధి మరింత అభివృద్ధి చేస్తామన్నారు, త్వరలో రూ,2 కోట్ల తో నిర్మించే ఘాట్ రోడ్డు ప్రారంభిస్తామన్నారు, స్వామి వారి సన్నిధిని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామన్నారు, గ్రామంలో కల్వర్టు త్వరలో నిర్మిస్తానని,ప్రత్యేక నిధులతో సి, సి, రోడ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి అన్నారు, గతంలో 2014- 2019 ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లకు కూడా డబ్బులు ఇచ్చే బాధ్యత నాది అన్నారు, గ్రామంలో ఒక్క పూరిల్లు లేకుండా వచ్చే మార్చి నుండి రూ,3.50లక్షలతో పక్కా ఇళ్లు కట్టిస్తానని మంత్రి తెలిపారు. అర్హులైన అందరికీ పక్కా ఇళ్లు అర్హులైన అంద రికీ పెన్షన్లు, అర్హులైన వికలాంగులందరికి పెన్షన్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ,రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.కోరిన కోరికలు తీర్చే స్వామి శోభనాచల స్వామి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో పాడి పంటలు విరివిగా పండి రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు స్వామి వారి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలుగుదేశం జనసేన



కూటమి నాయకులు గ్రామ పెద్దలు భక్తులు, స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# తెలంగాణ కేబినెట్ సమావేశం..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. అయితే మంగళవారం అసెంబ్లీ ప్రత్యకంగా సమావేశం అయింది. ఈ సమావేశాల్లో కేబినెట్ ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపింది. కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై తెలంగాణ అసెంబ్లీలో కీలక చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం అనంతరం అసెంబ్లీ, మండలి ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. గ్రూప్ 1 - ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన కులాలు సంచార కులాలు- 1శాతం, గ్రూప్ 2 - మాదిగ, మాదిగ ఉప కులాలు - 9శాతం, గ్రూప్ 3 ఎమాల మాల ఉపకులాలు -5శాతం ఉన్నాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే వాయిదా పడ్డాయి. మధ్యాహ్నం రెండు గంటల వరకు అసెంబ్లీ వాయిదా పడింది. కేబినెట్ సమావేశం నడుస్తున్నందున కాసేపు సభను వాయిదా వేయాలని అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కోరారు. మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ వాయిదా వేశారు. కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సమావేశంలో లఘుచర్చ జరిగింది. అయితే మధ్యాహ్నం అసెంబ్లీ ప్రారంభమైన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేయనున్నారు. శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ప్రకటన చేస్తారు. కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపుపై తీర్మానం చేసి.. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. కాగా, ఆగస్టు1, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. సబ్ కమిటీ సూచనతో రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియమించింది.

### ఎస్సీ వర్గీకరణకు ఆమోదం



# నా జన్మ ధన్యం

- ఏ సీఎంకు దక్కని అవకాశం నాకు దక్కింది
- కులగణన సర్వే నివేదికపై

అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన సందర్భంగా భావోద్వేగం

- కులగణన, ఎస్సీ వర్గీకరణపై సీఎం ప్రకటన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై తెలంగాణ అసెంబ్లీ సమావేశంలో చర్చ మొదలైంది. కులగణన, ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్ ప్రకటన చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమైంది. కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చ మొదలైంది. సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలు ఉభయసభల ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. తెలంగాణ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన రిపోర్ట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, కులసర్వే నివేదిక సమగ్ర ఇంటింటి కులసర్వే నిర్వహించాలని 2024 ఫిబ్రవరిలో ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ లెక్కలు తేల్చి వారికి అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ పాదయాత్రలో హామీ ఇచ్చారని.. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం మేము కుల గణన చేపట్టామన్నారు.

మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కమిటీ వేసి ప్రక్రియను ముందుకు తీసుకువెళ్ళామని తెలిపారు. కర్నాటక, బిహార్ సహా వివిధ సర్వేలను అధ్యయనం చేశామని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సర్వే చేపట్టామని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ సర్వేను నిర్వహించామన్నారు. సర్వేల తయారీలో వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నామని.. 75 అంశాల ప్రాతిపదికగా సర్వేను నిర్వహించామని చెప్పారు. నవంబర్ 9 నుంచి 50 రోజుల పాటు సర్వే నిర్వహణ జరిగిందని తెలిపారు. తెలంగాణలో 1.12 కోట్ల కుటుంబాల సర్వే జరిగిందని



వెల్లడించారు. పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే జరుగగా.. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాల్లో సర్వే జరిగిందన్నారు.

కులసర్వే డేటాను సంక్షేమ విధానాల తయారీకి వాడుతామని సీఎం తెలిపారు. పకడ్బంధీగా కులగణన నిర్వహించామని ఇందు కోసం రూ.161 కోట్లు ఖర్చు చేసి సర్వే చేశామన్నారు. ఇది ఒక మోడల్ డాక్యుమెంట్‌గా పనిచేస్తుందని తెలిపారు. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టామన్నారు . విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాలు కల్పించడానికి సర్వే పని చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వాన్ని అన్ని పార్టీలు అభినందించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారని తెలిపారు. ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్‌గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామని 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారని చెప్పారు. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

**సర్వే లెక్కల ప్రకారం...**

తెలంగాణలో ఎస్సీలు 17.43 శాతం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 మంది, బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 46.25 శాతం, బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 1,64,09,179 మంది. ఎస్టీలు 37,05,929 మంది 10.45 శాతం. ముస్లిం మైనార్టీలు 44,57,012 మంది 12.55 శాతం. ముస్లిం మైనార్టీల్లో బీసీలు 35,76,588 మంది 10.08 శాతం. ముస్లిం మైనార్టీల్లో బీసీలు 8,80,424 మంది 2.48 శాతం. ఓసీలు 56,01,539, మంది 15.79 శాతం. ముస్లిం మైనార్టీలు మినహా ఓసీలు 47,21,115 మంది 13.31 శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు 8,80,242 మంది 2.48 శాతం ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### ఎమ్మెల్యేలకు నోటీసులతో
# బీఆర్ఎస్ అలర్ట్..

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు వచ్చాయి. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి మంగళవారం నోటీసులు ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో అసెంబ్లీ కార్యదర్శి ఆ ఎమ్మెల్యేలకు నేడు నోటీసులు ఇచ్చారు. వివరణ ఇచ్చేందుకు ఫిరాయింపు ఎమ్మెల్యేలు సమయం కావాలని కోరారు. మొత్తం 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు ఇచ్చారని సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు ఫిబ్రవరి 10న విచారించనుంది. బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు నోటీసులు రావడంతో గులాబీ పార్టీ బాస్ కేసీఆర్ అలర్ట్ అయ్యారు. శాసన సభలో పార్టీ విప్ గా కేపీ వివేకానంద గౌడ్ ను, శాసనమండలిలో పార్టీ విప్‌గా మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నియమించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఎంఎల్ఏ, ఎమ్మెల్సీలు స్పీకర్ ను అధినేత ప్రకటనను అందజేశారు. పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను, శాసనమండలి చైర్మన్ లను విప్‌లు కోరారు.

### ధన రాజకీయాలను ఓడిద్దాం
# ఉద్యమ నాయకులను గెలిపిద్దాం

- ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం
- ఉద్యమ నాయకుడు వై అశోక్ కుమార్‌ను గెలిపిద్దాం
- ధన రాజకీయాలకు చరమగీతం పాడుదాం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారుడు, మేధావి, ఆలోచనపరుడు వై అశోక్ కుమార్ టీచర్ ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు కోరాయి. కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వై అశోక్ కుమార్ గెలుపుని కాంక్షిస్తూ మంగళవారం సాయంత్రం మెదక్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో యు టి ఎఫ్ బలపరిచిన టి పి టి ఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ సంక్షేమం, ప్రభుత్వ విద్యా రంగ పటిష్ట తకు కృషి చేస్తూ విద్యా వ్యవస్థ పటిష్ఠతకు కృషి చేస్తామని తెలిపారు.టి పి టి ఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ అశోక్ కుమార్ గారు సుదీర్ఘ కాలం ఉపాధ్యాయ ఉద్యమంలో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే.తను తెలంగాణ ఉద్యమంలో జిల్లా జె ఎ సి చైర్మన్ గా పనిచేసిన అనుభవం ఉందని,డబ్బులు సంచులతో వస్తున్న వారీ పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి గారు మాట్లాడుతూ సామాజిక చైతన్యం ఉన్న వ్యక్తులను చట్ట సభలలోకి పంపినట్లయితే సమాజానికి ఎంతో మేలు చేస్తోందని అన్నారు. ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పద్మా రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగయ్య, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరా లాల్, రాజేంద్ర ప్రసాద్,రమేష్, రజిత, నజీరోద్దీన్ యు టి ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్లా, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, శేఖర్,రవి, ఏసు , గంగాధర్ , నర్సింలు టి పి టి ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు గోపాల్, విఠల్ రెడ్డి,రాజయ్య, నసీరుద్దీన్ పిండి నాగ రాజు, కొమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని మోదీని కలిసిన
# బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత ప్రధాని నరేంద్ర మోదీని రాష్ట్ర బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులతో ఫోటో దిగారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో బిజెపి నేతగా తాను పనిచేస్తున్న తీరు గురించి ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రధాని దృష్టికి తీసుకువచ్చారు రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు ప్రజా సమస్యల పట్ల అసెంబ్లీ లో నిలదీయాలని సూచించినట్టు తెలిసింది.

# బీజేపీ ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ మద్దతు

- బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శలకు

మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని

- శాసనసభలో ఆసక్తికర ఘటన..

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ శాసనసభలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. బీసీ కులగణన సర్వేపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బీజేపీ ఎమ్మెల్యేకు మద్దతుగా నిలిచారు. అసలు శాసనసభలో ఏం జరిగిందంటే. కులగణన, ఎస్సీ వర్గీకరణపై చర్చించేందుకు ప్రత్యేకంగా సమావేశమైన తెలంగాణ అసెంబ్లీలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. కులగణన సర్వేపై చర్చ సందర్భంగా బీజేపీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ సర్వేలో బీసీల జనాభా తగ్గిందన్నారు. కులగణనలో పలు తప్పులు జరిగాయన్నారు. సమగ్రంగా సర్వే జరగలేదన్నారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వేపై ప్రజల్లో ఎన్నో అనుమానాలున్నాయన్నారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే లెక్కలతో పోల్చిచూస్తే ప్రస్తుత సర్వేలో బీసీ జనాభా తగ్గిందన్నారు. లోక్‌సభలో రాహుల్ గాంధీ కులగణనపై అద్భుతంగా మాట్లాడారని, ఆయన వ్యాఖ్యలు విని ఎంతో సంతోషించానని పాయల్ శంకర్ తెలిపారు. రాహుల్ వ్యాఖ్యలకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు పొంతన లేదన్నారు. తన ఇంటికి సర్వేకు సంబంధించి రెండు స్టిక్కర్లు అంటించారని, సర్వేలో అనేక తప్పులు జరిగాయని, సమగ్రంగా జరగలేదని, పూర్తిస్థాయిలో ప్రజలు కులగణనలో పాల్గొనలేదని పాయల్ శంకర్ పేర్కొన్నారు. పాయల్ శంకర్ వ్యాఖ్యలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సీఎం



రేవంత్ స్పందించారు. ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా కులగణన నిర్వహించిందన్నారు.

ప్రజల్లో అపోహలు సృష్టించేలా సభలో మాట్లాడవద్దన్నారు. ఈ లెక్కలకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే చట్టసవరణ జరగాల్సి ఉంటుందని, కానీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42 శాతం సీట్లు బీసీ అభ్యర్థులకు కేటాయిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. పాయల్ శంకర్ ప్రసంగానికి పదేపదే మంత్రులు మధ్యలో స్పందించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభ్యంతరం తెలిపారు..సభలో బీసీల హక్కుల గురించి చర్చ జరుగుతున్నప్పుడు సభ్యులు చెప్పేది వినాలని, మంత్రులు చివరిలో స్పందించాలని, మధ్యమధ్యలో అడ్డుతగలడం సరికాదంటూ పాయల్ శంకర్‌కు మద్దతుగా మాట్లాడారు. ప్రతి సభ్యుడు చెప్పే విషయాన్ని, సూచనను ప్రభుత్వం వినాలన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ పాలించినా, 55 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ ఇప్పటివరకు బీసీల కోసం ఏం చేసిందనేది ఆలోచించాలన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం..

- ప్రజలకు శాపం ఎమ్మెల్యే టి. హరీష్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి ఉద్యోగుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను చెల్లించాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం 8000 మంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. ఈ పోలీస్ అధికారి ఆవేదన చూస్తే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన ఠాగూర్ నారాయణ సింగ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమని హరీష్‌రావు వాపోయారు. ఒకవైపు ఆ అధికారి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, మరోవైపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య భద్రత కార్డుతో చికిత్స చేయించుకుందామని ఆస్పత్రికి వెళ్తే ఆ కార్డు చెల్లదని పంపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ



విశ్రాంత పోలీసు ఉద్యోగికి శాపంగా మారిందని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఒక నారాయణ సింగ్ సమస్య కాదని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ అయిన 8000 మంది ప్రభుత్వ ఉద్యోగుల జీవన్మరణ సమస్య అని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉద్యోగుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్యసేవలు పొందడంలో అంతరాయం కలగకుండా ఈహెచ్ఎస్, పోలీస్ ఆరోగ్య భద్రత కార్డులు ఆస్పత్రుల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

### తెలంగాణ జిల్లా కోర్టులకు
# జడ్జిల నియామకం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలోని వివిధ జిల్లాల కోర్టులకు జడ్జిలను నియమించారు. ఈ మేరకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించడానికి జడ్జిలను నియమించింది. తెలంగాణలో జిల్లా కోర్టులకు జడ్జిలను హైకోర్టు నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని 30 జిల్లాలకు జిల్లా జడ్జీలను నియమిస్తూ హైకోర్టు నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- కేవలం ప్రకటనల వల్ల ఉపయోగం లేదు
- అన్ని వర్గాల జనాభా ఎలా తగ్గింది?
- కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది ?
- శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కులగణనపై మంగళవారం నాడు శాసనమండలిలో జరిగిన చర్చలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని మాట్లాడారు. కులగణన విషయంలో తదుపరి కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుందని అందరూ భావించారని, కానీ రెండు రోజుల క్రితం కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలనే ప్రకటన రూపంలో కౌన్సిల్లో చెప్పడం ద్వారా ఉపయోగమేమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలను, బీసీ ముస్లింల జనాభాను వేరు చేసి ప్రభుత్వం చెబుతుందని, ఇది కేవలం జనాభాను తక్కువ చేసి చూపించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన



కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు. ఇంత వరకు కచ్చితంగా డేటానే లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు.

“2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. అంతర్జాతీయంగా, దేశీయంగా 10 సంవత్సరాలలో సగటున 13.5 శాతం జనాభా పెరుగుతుందన్నది అంచనా. ఆ లెక్కన ఇప్పుడు తెలంగాణ జనాభా 4 కోట్ల 18 లక్షలు ఉండాలి. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఎస్సీ ఎస్టీ బీసీల జనాభా తగ్గినట్లు, ఓసీల జనాభా కనిపిస్తుంది. అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది అని ప్రశ్నించారు. తమ ఇళ్లకు సర్వే చేయడానికి ఎన్యుమరేటర్లు రాలేదని ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. కాబట్టి మరోసారి వారి వివరాలను సేకరించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

# పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్టీ మారిన ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వంగా సమాధానం చెప్పాలంటూ పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు ఇచ్చిన నోటీసుల్లో పేర్కొంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేం దర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్.



అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

# తెలంగాణ కుల గణన సర్వే అంతా గందరగోళం

- సమగ్ర సమీక్ష జరపాలి
- బీసీలను అణచివేసే

దొంగ గణాంకాలు అంగీకరించబోం

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం

జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం నిన్న ప్రకటించిన కుల గణన సర్వే ఫలితాల్లో తీవ్రమైన గందరగోళం నెలకొందని బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52% గా ఉన్నట్లు పేర్కొనగా, ప్రస్తుత కుల గణనలో బీసీల జనాభా 46.25% గా చూపించడం ఏంటని? ఓసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లింల జనాభా పెరుగుతుంటే బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించడం ఏంటని ప్రశ్నించారు. 2011 తెలంగాణ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3.7 కోట్లు గా ఉంటే, సర్వేలో 3.54 కోట్ల మందిగా లెక్కించారు, 2011 సెన్సెస్ ప్రకారం తెలంగాణ యావరేజ్ పాపులేషన్ గ్రోత్ 13.5%, గత లెక్కల ప్రకారం బీసీ



జనాభా సుమారు కోటి 84 లక్షలు, తెలంగాణ యావరేజ్ గ్రోత్ రేటు 13% ఆ లెక్కన సుమారుగా 36 లక్షల జనాభా పెరిగి రెండు కోట్ల 20 లక్షల బీసీ కుటుంబాల లెక్కలు రావాలి , కానీ కావాలని తప్పుడు లెక్కలు చూపించి బీసీ జనాభాను కోటి 64 లక్షలకు తగ్గించి చూపించారన్నారు. సర్వేలో పాల్గొని జనాభా 10 లక్షలుగా చూపించారని అలాగే విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసుల లెక్కలు తీయలేదని అన్నారు.




AZAD
AZAD ENGINEERING LIMITED

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 31 DECEMBER, 2024

₹ In Millions except for EPS/DPS

| PARTICULARS | STANDALONE | | | | CONSOLIDATED | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | QUARTER ENDED | | | YEAR ENDED | QUARTER ENDED | | | YEAR ENDED |
| | 31-Dec-2024 | 30-Sep-2024 | 31-Dec-2023 | 31-Mar-2024 | 31-Dec-2024 | 30-Sep-2024 | 31-Dec-2023 | 31-Mar-2024 |
| | Unaudited | Unaudited | Unaudited | Audited | Unaudited | Unaudited | Unaudited | Audited |
| Total Income | 1240.47 | 1131.11 | 1076.68 | 3727.64 | 1255.57 | 1130.63 | 1076.68 | 3727.64 |
| Net Profit/(Loss) for the period before tax | 349.28 | 299.36 | 265.84 | 807.86 | 340.41 | 297.51 | 265.85 | 807.86 |
| Net Profit/(Loss) for the period after tax | 242.91 | 210.70 | 168.04 | 585.80 | 237.20 | 208.82 | 168.05 | 585.80 |
| Total Comprehensive Income for the period | 242.79 | 206.39 | 170.92 | 583.26 | 237.08 | 204.51 | 170.93 | 583.26 |
| Equity Share Capital | 118.23 | 118.23 | 118.23 | 118.23 | 118.23 | 118.23 | 118.23 | 118.23 |
| Earnings Per Share -Basic (Face value of ₹2/- each) (not Annualised) | 4.11 | 3.56 | 3.37 | 11.20 | 4.05 | 3.55 | 3.37 | 11.20 |
| Earnings Per Share -Diluted (Face value of ₹2/- each) (not Annualised) | 4.11 | 3.56 | 3.37 | 11.20 | 4.05 | 3.55 | 3.37 | 11.20 |

**Note:**
The above is an extract of the detailed format of Unaudited Financial Results filed with the Stock Exchange Under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Unaudited Financial Results are available on the stock Exchange website (www.bseindia.com and www.nseindia.com) and on the Company's website (www.azad.in)

For & on behalf of the Board of Directors
**Azad Engineering Limited**

**Place:** Hyderabad
**Date:** 4th February, 2025

**Ful Kumar Gautam**
Company Secretary & Compliance Officer

**Registered Office:** 90/C,90/D, Phase 1 I.D.A, Jeedimetla, Hyderabad, Telangana, India, 500055. **CIN:** U74210TG1983PLC004132

Adfactors/582/25

# సంపాదకీయం

editpage@suryaa.com

మరోసారి అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడం అమెరికాలో పార్ట్ టైం జాబ్ చేసే భారతీయ విద్యార్థుల పాలిట ఓ శాపంలా పరిణమించింది అనే మాట అక్షర సత్యం.ఎందుకంటే ట్రంప్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే దాదాపు 18 వేల మందికి పైగా పార్ట్ టైం జాబ్ చేస్తున్న వారిని గుర్తించి ' ఐస్ ' టీం అదుపులోకి తీసుకోవడంతో వేలాదిమంది భారతీయ విద్యార్థులు అమె రికాలో పార్ట్ టైం జాబ్స్ ను వదలుకుంటున్నారు అంటే పరిస్థితి ఎంతటి దయనీయస్థితికి నెట్టి వేయబడిందో మనం ఇట్టే ఊహిం చవచ్చు. ఇంతకాలం అంతంత మాత్రమే ఆర్థిక స్థోమత వున్న భార తీయులు అమెరికాకు చదువు కోవడానికి వెళ్ళి అక్కడ తమ చదువు లకు కావలసిన ఫీజుల కోసమని పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తూ ఆ వచ్చిన మొత్తంతో ఫీజులు కడుతూ ఎలాగోలా తమ జీవితాలను నెట్టుకొచ్చేవారు.అయితే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందనా అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన నిబంధనలు వారందరికీ ఓ పిడుగుపాటులా మారాయి అనే మాట సత్య దూరం కాదు.అందులో భాగంగా యూనివర్సిటీల్లో చదువుకునే విద్యార్థులు పార్ట్ టైం జాబ్ చేస్తూ పట్టుబడితే ఏకంగా వీసా రద్దు చేస్తామని హెచ్చరించడంతో వారంతా దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోయారు. ఒక విధంగా వారంతా హతుశులు అయ్యారు,తీవ్ర ఆవేదన, ఆందో ళనకు గురి అయ్యారు అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఇంతకాలం అమెరికాలో ఉన్నత విద్య చదువుకోవడం అనేది మన విద్యార్థుల కలగా ఉండేది.అంతేకాదు తమ పిల్లలను అప్పు చేసైనా అమెరికా పంపాలని ఎంతో మంది తల్లిదండ్రులు ఆరాటపడు తుంటారు .ఇక సంపన్న కుటుంబాల వారు అయితే సరేసరి, వారంతా తమ పిల్లలను అమెరికాలో చదివించడాన్ని ఓ ప్రతిష్టాత్మ కమైన వ్యవహారంగా,ఓ గొప్పతనంగా,ప్రిస్టేజ్ గా భావిస్తూ వుంటారు. కానీ

## అగ్రరాజ్యాన చదువులు, ఉద్యోగాలు మనకి శాపాలేనా?

అక్కడికి వెళ్లిన తరువాత మన భారతీయ విద్యార్థులు పడే నానా అగచాట్లు మామూలుగా ఉండవు, అవి వర్ణణా తీతం. యూనివర్సిటీ లో ఫీజులు చెల్లించేందుకు తమ వద్ద వున్న డబ్బు చాలక చిన్నా చితక పార్ట్ టైం ఉ ద్యోగాలు అంటే గ్యాస్ స్టేషన్లలో,సూపర్ మార్కెట్లు, రెస్టారెంట్లు తదితర చోట్ల పని చేస్తూ సగటున గంటకు ( 10 డాలర్ల మేర) సంపాదిస్తూ ఎలాగోలా తమ జీవిత నౌకను ముందుకు దొర్లిస్తూ తమ పబ్బం గడుపుకుంటూ వుంటారు.దీన్నిబట్టి మనకు తెలిసి వచ్చే వాస్తవం ఏమంటే ' దూరపు కొండలు నునుపు ' అనే నీతి సామెత ప్రకారం అమెరికాలో చదువులు, ఉద్యోగాలు దూరం నుం చి చూసే వారికి అందంగానూ,గొప్ప గానూ కనిపిస్తూ ఉంటాయి.కానీ వాటి వెనుక మన భారతీయ విద్యార్థులు,యువకులు పడే కష్టానష్టాలు,సాధక బాధకాలు అన్నీ ఇన్నీ కావు.ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా రావడంతో వాస్తవాలు ఒక్కొక్కటిగా బయటకు వెలుగులోకి వస్తున్నాయి.ఏదిఏమైనా ఇంతకాలం అమెరికాలో చదవడం,ఉద్యోగం చేయడమంటే ఒక గొప్ప స్టేటస్ గా,హోదా గా,ఘనకార్యంగా భావించే విద్యార్థుల తల్లిదండ్రులు అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ రాకతో ఇప్పుడు వాళ్లంతా తమ పిల్లలను అమెరికా పంపించే విషయంలో ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకునే పరిస్థితి ప్రస్తుతం వారికి ఉత్పన్నం అవుతున్నది అనే మాట జగమెరిగిన సత్యం.అన్నింటికి మించి మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్ ) చేస్తున్న ఓ విద్యార్థికి వారానికి అమెరికాలో 20 గంటల పాటు పనిచేసేందుకు అవకాశం ఉంటుంది.ఈ లెక్కన నెలకు దాదాపు రూ 70 వేలవరకు సంపాదిస్తారు.ఈ సంపాదనతోనే వారు ఇంటి అద్దె,కళాశాల ఫీజు,భోజనం,రవాణా ఖర్చులకు సరిపెట్టుకోవాలి. అంతేకాదు అమెరికాలో ప్రస్తుతం ఒక సింగిల్ బెడ్ రూమ్ అద్దెకు తీసుకోవాలంటే 1,700 డాలర్లు అంటే దాదాపు రూ 1.46 లక్షలు చెల్లించాలి,ఇక మైయింటెనెన్స్ ఖర్చులు అదనం అంటే ఒక విద్యార్థి నెలంతా పార్ట్ టైం జాబ్ చేసిన ఇంటి అద్దె,ఇతర ఖర్చులు నెగ్గుకు రావడం అత్యంత కష్టం,దుర్లభం కూడా.ఏమైనా ఇక నుంచి అలాంటి జాబ్ లు సైతం చేయడం కుదరదు కాక కుదరదు అని ప్రస్తుత ట్రంప్ ప్రభుత్వం ఖరాకండిగా,తేల్చి చెప్పడంతో ఇప్పుడు అమెరికాలో చదువుకుంటున్న దాదాపు 3 లక్షల మంది భారతీయ విద్యార్థులకు ఈ చేదు వార్త ఓ ఆశనిపాతంలా పరిణమించింది.ఒక విధంగా వారంతా ఇప్పుడు తీవ్ర నిరాశ,నిష్పృహలకు లోనవుతున్నారు అనే మాట సత్య దూరం కాదు.వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని మన దేశ,రాష్ట్ర పాలకులు మన దేశంలోని చదువుకున్న లక్షలాది,వేలాది మంది యువకులకు వారి విద్య అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించే విషయంలో ఒక బృహత్తర ప్రణాళికతో ముందు కెళ్ళి వారందరికీ ఉద్యోగ భద్రతను కల్పిస్తే వారందరూ కూడా అమెరికా వెళ్ళి లేనిపోని కష్టాలు కొనితెచ్చుకునే దుస్థితి వారికి తప్పుతుంది.ఇకనైనా ప్రతి ఒక్క భారతీయ విద్యార్థులు,యువకులు అమెరికా చదువులు,ఉద్యోగాలకు స్వస్తి పలికే చర్యలకు నడుం బిగించి,వారంతా ఉన్నంతలో మన భారతదేశంలోనే ఉద్యోగాలు వెతుక్కొని మరీ దర్జాగా బ్రతికేందుకు ఒక గొప్ప ప్రయత్నం గావిస్తే ఎంతో బాగుంటుంది,అంతేకాదు తద్వారా వారంతా మన భారతదేశ కీర్తి, ప్రతిష్టలను మరింతగా పెంచినవారవుతారు, ఇనుమడించినవారవుతారు .జైహింద్! మేరా భారత్

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# దేశమంటే మనుషులోయ్...! అనేలా బడ్జెట్

■ సున్నా శాతం పేదరికం వైపు అడుగులు ■ 12 లక్షల వరకు మినహాయింపు కల్పించటం ఊరట ■ అభివృద్ధి భారతాన్ని నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ■ కృత్రిమ మేధ విస్తరణ తో కూడిన విద్య: అవశ్యం ■ ప్రపంచ ఆహార కేంద్రంగా భారత్ మరింత ఎదగాలి

అరుణ్ కుమార్
9394749536

ఆలోచనల్లో లక్ష్యాల దార్శనికత ను జోడించి, అంకెల్లో 50 లక్షల కోట్లకు పైగా చూపిస్తూ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మనదేశం గురించి గురజాడ వారి మాటలతో "దేశమంటే మట్టి కాదోయ్ /దేశమంటే మనుషులోయ్ అంటూ 2047 వంద ఏళ్ళ స్వాతంత్ర్య భారత్ ముఖచిత్రాన్ని ఆశావాదపు దృక్పథంతో ఆవిష్కరించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 వార్షిక బడ్జెట్ సాక్షిగా..! పేదలు,యువత, రైతులు,మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతను చూపిస్తూ వారి ప్రసంగం కొనసాగింది.ప్రపంచం నేడు మా ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల గురించి చర్చిస్తుందంటూనే, 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.మధ్యతరగతి కుటుంబాలకు వార్షిక ఆదాయపు పన్ను 12 లక్షల వరకు మినహాయింపు కల్పించటం ఊరట కలిగించే విషయం.సుస్థిరాభివృద్ధిని కొనసాగించేందుకు నిర్మాణాత్మక సంస్కరణలు తప్పవంటూ,సున్నా శాతం పేదరికం వుండేలా అభివృద్ధి భారతాన్ని నిర్మించుకోవాలంటూ మన బాధ్యతను గుర్తు చేశారు.
కృత్రిమ మేధ విస్తరణ తో చాలా తక్కువ కాలంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తాయి.దానికనుగుణంగా మన విద్యా విధానంలో, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంలో మనం ముందుండాలి. అందుకే అందరికీ క్వాలిటీ విద్య లో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్ సేవలు, డిజిటల్ శిక్షణ,ఈ-బుక్కు,విద్యా రంగంలో ఏ.ఐ. వినియోగం వంటివి స్వాగతించాల్సిన అంశాలుగా చెప్పుకోవచ్చు.పదేళ్ళలో ఐఐటీ ల్లో విద్యార్థుల సంఖ్య పెంపు, ఐదేళ్ళలో అదనంగా 75వేల మెడికల్ సీట్లు, అంగన్వాడీ కేంద్రాలకు కొత్త హంగులు, ఐఐటి మరియు ఐఐఎస్సి ల్లో పరిశోధకులకు ఫెలో షిప్ లు,5 ఐఐటీ ల ఏర్పాటు,50వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ తదితర కార్యక్రమాల ప్రతిపాదనలు ఆశావాదపు అవకాశాలుగానే కనిపిస్తున్నాయి.ప్రపంచ ఆహార కేంద్రంగా భారత్ వుండాలనే సంకల్పంతో వ్యవసాయానికి బడ్జెట్లో ప్రముఖ పాత్ర అందించారు. ఆహార భద్రత కోసం జీన్ బ్యాంకు ఏర్పాటు,పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకంతో 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది,₹ 3లక్షల నుంచి ₹ 5 లక్షలకు కిసాన్ కార్డుల పెంపు,పప్పు ధాన్యాల కోసం 6 సంవత్సరాల ప్రణాళిక,పత్తి ఉత్పాదకతను పెంచటం, గ్రామాలన్నింటికీ మంచి నీరు తదితర పథకాలతో రైతులకు లాభసాటి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను బడ్జెట్లో ప్రతిపాదించింది.
ఎలక్ట్రానిక్ వాహనాలు, మొబైల్ ఫోన్ల వినియోగం పెరిగేలా ధరలు తగ్గించారు.క్యాన్సర్ మందులు,లిథియం బ్యాటరీల ధరల తగ్గుదలతో పాటు,ఉడాన్ పథకం ద్వారా 120 రూట్లలో విమాన ప్రయాణ సౌకర్యం,గిగ్ వర్కర్లకు ఆరోగ్య భీమా,గుర్తింపు కార్డులు, విద్యుత్ రంగంలో సంస్కరణలు, ఎస్సీ మరియు ఎస్టీ మహిళల కోసం కొత్త పథకం,పర్యాటక ప్రాంతాల అభివృద్ధి,అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్ లు వంటి ఎన్నో వివిధ రంగాల కార్యక్రమాలతో ఆర్థిక మంత్రి గారి బడ్జెట్ అందరినీ ఆకర్షించే ప్రయత్నం చేసింది.
ముఖ్యంగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బడ్జెట్ కేటాయింపులో మిత్రధర్మం మరియు రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోంది.సులభతర వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూనే, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశారు.భారీ పెట్టుబడుల లక్ష్యంతో మూడో ఆర్థిక వ్యవస్థగా మరియు గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్ గా వుంటూ వికసిత భారత్ గా మన సుదీర్ఘ ప్రయాణం ఎందాక వెళ్తుందో కాలమే నిర్ణయించాలి.స్క్రిప్ట్ బాగానే వుంది.మరి సినిమా ఎలా వుంటుందో మన భవిష్యత్తు చెప్పాలి.ఏదేమైనా...విశ్వ గురువుగా విశ్వ శాంతి కోసం మనదేశం పురోగమనంలోనే కొనసాగాలని ఆశిస్తూ...
జై భారత్. జైహింద్.

# డోనాల్డ్ ట్రంప్ అనాలోచిత చర్యలు

కనుమ ఎల్లారెడ్డి
93915 23027

■ జన్మతః పౌరసత్వం పై కలకలం సృష్టిస్తున్న నిర్ణయం ■ ఇతర దేశాల ఉత్పత్తుల పై అదనపు సుంకాలు ఆందోళనకరం ■ అమెరికా రాజ్యాంగం మార్చటం అంత సులభమైన పని కాదన్నది ఓ అభిప్రాయం ■ చదువు కోసం వచ్చిన వారు చదువుకోవాలి... ఆర్థిక వెసులు బాటు కూడదనటం కాదు సమంజసం ■ అగ్రరాజ్యం ఆర్థిక వ్యవస్థ పతనావస్థపై దృష్టి సారించని అహంభావి ట్రంప్

ఇటీవల 47 వ అధ్యక్షుడిగా అమెరికా పగ్గాలు చేపట్టిన ట్రంప్ పలు చర్యలు తీసుకుంటున్నారు. అందులో చాలా వరకు వివాదాస్పదమైనవిగా ఉన్నాయి. దేశాల పై సుంకాలు విధించటం ప్రక్కన పెడితే, జన్మతః పౌరసత్వం కలకలం సృష్టించింది. ఫిబ్రవరి 20,2025 లోపు పిల్లలకే అమెరికా పౌరసత్వం వస్తుంది అని ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. దీనిపై దుమారం చెలరేగడం తో డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాలు కోర్ట్ కు ఎక్కాయి. ట్రంప్ ఉత్తర్వు తాత్కాలికంగా నిలుపు చేస్తున్నాం అని ప్రకటించాయి. అమెరికా రాజ్యాంగంలో ఉన్న 14 వ అధికరణం అమెరికా లో పుట్టిన పిల్లలకు పౌరసత్వం కల్పిస్తోంది. ట్రంప్ కు విశేషమైన అధికారాలు ఉండొచ్చు. అయితే అమెరికా రాజ్యాంగం మార్చటం అంత సులభమైన పని కాదు. అయినా ట్రంప్ మొండిగా ముందుకు వెళుతున్నారు. అమెరికా, అమెరికా వాసులకే అని స్పష్టమైన ఆర్డర్ జారీ చేశారు. బాగానే ఉంది. పూర్వం నుంచి విదేశాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడిన విదేశీయులు ఎందరో అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. ఉదాహరణకు భారత మూలాలు ఉన్న సునీతా విలియమ్స్ అమెరికా పతా కాన్ని రెప రెప లాడించారు, వివేక్ రామస్వామి మొదలయిన వారు. అంతేందుకు ఉపాధ్యక్షుడు భార్య ఉష, మరియు ట్రంప్ భార్య, అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన డెమోక్రటిక్ నేత కమల హ్యారీస్ విదేశీయులే వారికి అమెరికా పౌరసత్వం ఉంది. అలా ఎంతో మంది అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. వీరి పౌరసత్వం మాటేమిటి? దూకుడు నిర్ణయాలలో ఇవి కూడా ఉండాలి. అలా ఏమి ఉండదు. అందరికీ ఒకే నిర్ణయం ఉండాలి. అమెరికా గడ్డ మీద అమెరికా వాసులే ఉండాలి అనే నిర్ణయం ఎందుకు తీసుకోకూడదు.? వాళ్ళు ఎప్పటి నుంచో అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారనే కదా! మీకు ఉన్న అధికారంతో వారి పౌరసత్వం కూడా రద్దు చేయవచ్చు కదా! దీనికి నిబంధనలు అడ్డు వస్తాయి. విమర్శలు చెలరేగుతాయి. అందుకే వారి జోలికి వెళ్లకుండా తన అధికారం తో ఇప్పటి నుంచి విదేశీయులు ఎవరికీ అమెరికాలో జన్మించినా పౌరసత్వం ఇవ్వకూడదు అనే ఆర్డర్ జారీ చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధం అని పలువురు



అభిప్రాయ పడ్డారు. ట్రంప్ కన్నా ముందు ఉద్దండు లైన వారు అమెరికా పీఠం ఎక్కారు. వారు కదపని పౌరసత్వాన్ని ట్రంప్ కదప టం తో మేధావులు పెదవి విరుస్తున్నారు.. ఇది అమలులో రావటం కష్టంగా ఉంటుంది. అంత లోపు మరో అధ్యక్షుడు వచ్చి యధా తదం అంటారు.అప్పుడు మళ్ళీ విదేశీయుల పిల్లలు అమెరికాలో పుడితే అమెరికా పౌరసత్వం వస్తుంది అని ప్రకటన చేస్తే, ట్రంప్ నిర్ణయం అభాసు పాలు అవుతుంది. ట్రంప్ ఇటువంటి నిర్ణయాలు కాదు తీసుకోవాల్సింది అమెరికా అగ్రభాగంగా ఉండాలి, పౌరులు ఎవరైనా భద్రత ఉండాలి, సుస్థిర ప్రగతి, దేశాలతో చక్కని దౌత్య విధానాలు, అందరికీ అంగీకారమైన చర్యలు తీసుకోవాలి. విశ్వం శాంతిగా ఉండాలి అంటే అమెరికా విదేశీ విధానం అందరూ హర్షించే విధంగా ఉండాలి. పలు సంస్కరణలు తీసుకు రావాలి కాని పౌరసత్వం వంటివి కాదు. ముందు ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిని శాశ్వత సభ్యుల సంఖ్య పెంచాలి. యుద్ధం అనే మాట ఎక్కడా వినపడకూడదు. శాంతికి బాటలు వేయాలి. దుర్భేధ్యంగా అమెరికా రక్షణ వ్యవస్థ ఉండాలి. విదేశీ, స్వదేశీ ఉద్యోగులకు స్వర్గధామంగా ఉండాలి. నేరం చేసింది ఎవరైనా శిక్షలు కఠినంగా ఉండాలి. అమెరికా లో ఎక్కడా అవాంఛ నీయ చర్యలు జరగకుండా చూడాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయాలు వస్తాయి. వీటన్నీటి మీద పాలన దృష్టి పెట్టి, పారదర్శక పరి పాలన అందించాలి. అనాలోచిత విషయాలు విడనాడాలి.స్వదేశీ, విదేశీ పౌరులను ఒక్కటిగానే చూడాలి. వివక్ష ఎక్కడా ఉండ కూడదు. అమెరికా అంటే దేశాలన్నీ తల తిప్పే విధంగా ఉండాలి. కనుక ఎటువంటి అనాలోచిత , వివాదస్పద నిర్ణయాలు తీసుకోకుండా పరిపాలన మెరుగ్గా సాగించాలి. ప్రస్తుతం అమెరికా లో ఉద్యోగాలు కొంత తగ్గినా, ప్రతిభ ఉన్న వారికి వెతుక్కుంటూ వస్తున్నాయి. కొందరికి రావడం లేదు. ఉ ద్యోగాలు రాని వారి పరిస్థితి ఆందోళనగా ఉంది. వారు ఎక్కడా అంటే వివిధ మాల్స్, రెస్టారెంట్ లలో పని చేయకూడదు అని ట్రంప్ ఓ కండిషన్ పెట్టారు. ఇది వరకు ఏ అధ్యక్షుడు ఇటువంటి చర్యలు చేపట్టలేదు. ఏ దేశం వారైనా ఎక్కడైనా చట్టభద్దంగా పని చేసుకునే వెసులు బాటు కల్పించాలి. ఇప్పటికే అనేక వినతులు భారత ప్రధానికి వెళ్లాయి. అ పరిస్థితి చర్చించ టానికి మరికొన్ని దౌత్య విషయాలలో రెండు దేశాల పటిష్ట సంబంధాల కొసం భారత ప్రధాని అమెరికా రాబోతున్నారు. మోదీ పర్యటనలో నైనా అమెరికాలో విద్యనభ్యసిస్తున్న పౌరులకు మేలు కలుగ వచ్చు. తద్వారా పరిస్థితులలో మార్పులు రావొచ్చు. ఒకింత భారత్ కు మేలు జరగవచ్చు అనే ఆశాభావం కనిపిస్తోంది. మోదీ కూడా ట్రంప్ ను భారత్ కు ఆహ్వానించ వచ్చు. రెండు దేశాలు కలిసి ముందడుగు వేస్తే ఇక తిరుగు ఉండదు. ప్రపంచ చిత్రపటం లోనే కొత్త శకానికి నాంది అవుతుంది. ప్రగతి పథంలో రెండు దేశాలు పయనిస్తాయని ఆశీద్దాం.

# ఢిల్లీలో మళ్ళీ చంద్రబాబే కింగ్ మేకర్

శ్రిష్టి శేషగిరి
9290652632

■ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బాబు పాటించిన మిత్రధర్మం ■ తెలుగు వారు ఉన్నచోటంతా బిజెపికి అనుకూల ప్రచారం ■ ఏపి సిఎం మాటలకు అనేక చోట్ల ఓట్లు రాలే అవకాశం ■ ఢిల్లీ అసెంబ్లీ పీఠం కషాయ పరం అయ్యే చాన్స్ ■ హస్తినలో స్పష్టంగా కనిపించిన బాబు మార్క్ రాజకీయం

పాతికేళ్ల క్రితం ఎన్డీఏ ప్రభుత్వాన్ని నిలబెట్టి కింగ్ మేకర్ గా చంద్ర బాబు నాయుడు తన దైన ముద్ర వేశారు. మళ్లీ అదే నేడూ జరగబోతుందా? అంటే? కచ్చితంగా అంటున్నాయి గణాంకాలు. చంద్రబాబు క్రేజ్ ముందు కంటే ఎక్కువగా ఉన్నందున ఈ సారి మళ్లీ డిల్లీలో తన చరిష్మా తొ చక్రం తిప్పబో తున్నారు.
నువ్వానేనా అనే అనే చందంగా ఢిల్లీలో అసెంబ్లీ ఎలక్షన్లు జరగబోతున్నాయి. ఎన్నికల్లో గెలవడానికి ఆప్ తీవ్ర ప్రయత్నం చేస్తుంది. ఎందుకంటే తాను ఏమిటో నిరూపించుకోవాలని.ఆప్ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తెగ తపన పడుతున్నాడు. తన పదవిని త్యాగం చేసి జైలుకు వెళ్లి వచ్చి మరి ఈ ఎన్నికల బరిలో నిలబడ్డాడు. తన పై విశ్వాసాన్ని ప్రజలకు ఈ ఎన్నికల ద్వారా నిరూపించేందుకు తీవ్ర కృషి చేస్తున్నారు. ఈ ఎన్నికలు క్రేజీ వాల్ కిచావు రేవు అనంత తీవ్ర ఫలితాలు ఇవ్వబోతున్నాయి. ఇక ఢిల్లీలో ఎప్పటినుంచో పట్టు కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్న బిజెపి ఈసారి కూడా ఎంతో బలంగా కృషి చేస్తుంది. ఢిల్లీపై కేంద్ర పార్టీ పట్టు దొరికితే ఇక బిజెపికి పట్టపగలు ఉండవు. బిజెపికి అన్ని రాష్ట్రాల్లో గెలుపు ఒక ఎత్తు . రాజధానిలో గెలుపు మరో ఎత్తు. ఎన్నికల్లో. గెలుపు కోసం బిజెపి చాలా తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నదని చెప్పాలి. ఎన్నికల్లో గనక బిజెపి గెలిచినట్లయితే ఇక ఆమ్ ఆద్మీ పార్టీ దాదాపు పని అయ్యిపోతుందనే చెప్పాలి. ఒక విధంగా ప్రజల విశ్వాసం ఢిల్లీ ఓటర్లు తీర్పు క్రేజీవాల్ రాజకీయ భవిష్యత్తుని నిర్దేశించేదిగా ఉంటాయి ఎన్నికలు. అలాగే బీజేపీపై ప్రజలకున్న విశ్వాసాన్ని మోడీపై అభిమానం ఎన్నికల్లో చాటే విధంగా ఉండబోతున్నాయి. మరోపక్క కాంగ్రెస్ కూడా



నువ్వా నేనా అన్నట్టు తీవ్రమైన పోటీ ఇస్తుంది. ఖర్గే, రాహుల్ గాంధీ చాలా తీవ్ర కృషి చేస్తూ ఢిల్లీలో పగ్గాల కోసం తమ వంతు కృషి చేస్తున్నారు. పాతికేళ్ళ క్రితం అధిక ఏళ్ళు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి గా ఢిల్లీలో. దివంగత షీలా దీక్షిత్ చక్రం తిప్పారు . తరువాత కేజ్రీవాల్ ఆ స్థానాన్ని ఆక్రమించాడు.అందుకే ఈసారి ఎలాగైనా ఢిల్లీపై హస్తం ముద్ర వేయాలని తమ హస్త గతం చేసుకోవాలని బలమైన కాంక్ష తో రగులుతోంది కాంగ్రెస్. డిల్లి లో వాయు కాలుష్యము ప్రధాన సమ్యస. ఈ సమస్యకు సరైన పరిష్కారం కోసం గతంలో ఆప్ అనేక రకాల మార్గాలను ప్రవేశ పెట్టింది. అయినా కుడా అవి సత్ఫలితాలు ఇవ్వలేదు. ఈ వా వాయుకలుష్యం తీవ్రత చాలా ఎక్కువ అయ్యింది. అని నిపుణుల కమిటీ హెచ్చరించింది. ఈ సమస్యని కేంద్రం లో అధికార పార్టీ అయిన బీజేపీ కనుక గెలిస్తే పూర్తిగా నిర్మూలించే అవకాశాల ఉన్నాయనీ ప్రజల విశ్వాసం.
మూడో సారి ప్రధానిగా. గెలిచిన మోది కి ఈ డిల్లీ పై పట్టు కోసం అహర్నిశలు శ్రమించి సాయ శక్తులను కూడదీస్తున్నారు. అమిత్ షా జేపీ నడ్డ వంటి సీనియర్ నేతలను ప్రచారంలో నిలిపి గెలుపు కోసం పోరాడుతున్నారు. అందులో భాగంగా కూటమి తరపున తెదేపా అధినేత. ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు ను కూడా ప్రచార అస్త్రంగా వాడుకున్నారు. ఇక్కడే చంద్ర బాబు బలమెంతో చరిష్మా ఎంతో తెలుస్తుంది. ఒక వేళ కనుక గెలిస్తే ఇక చంద్ర బాబు ఘనత అని ఏపీ ప్రజలు భావించ వచ్చు.
చంద్ర బాబు గతంలో ఎన్డీఏ హయాంలో ఢిల్లీలో తన దైన శైలిలో చక్రం తిప్పారు. వాజపేయి ప్రభుత్వాన్ని గెలిపించడంలో ఎంతో గొప్ప కృషి చేశారు. అందుకే ఈసారి మోడీ కూడా చంద్రబాబు ను తన గెలుపు కోసం అదే విధంగా ఉపయోగించుకుంటున్నారు. కూటమి అధికారంలోకి రావడానికి మోడీ కూడా తన వంతు కృషి చేశారు. అటు మోదీని గెలిపించేందుకు బాబుకుడా. తీవ్ర స్థాయిలో కృషి చేశారు . కనుక దానికి ప్రతిఫలంగా బాబు కూడా అంతే సహాయం తన వంతుగా చేస్తున్నారు. అదే కనుక జరిగితే. దేశ రాజకీయ చరిత్రలో ఒక తెలుగు ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడుకు చరగని ముద్ర పడిపోతుంది

# అవినీతి పునాదులపై భావి భారతం

అవినీతి అనేది దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని సమాజాలను ప్రభావితం చేసి వాటి అభివృద్ధిని క్షీణింపజేస్తున్నది. ఇది దేశ అభివృద్ధికి పట్టిన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలాగా తయారయ్యింది. అవినీతి అనేది విశ్వాసం, సమగ్రత మరియు పురోగతిని దెబ్బతీస్తుంది. ఇది అసమానతని, అన్యాయాన్ని, సామాజిక అశాంతిని, కేవలం వ్యక్తిగత లాభాన్ని, అధికారం మరియు వనరుల దుర్వినియోగాన్ని ప్రోత్సహించి, దేశ ప్రగతిని నిలువరిస్తుంది.
దేశ ప్రగతి సాధనలో ప్రధాన పాత్ర పోషిస్తూ ప్రజా సేవా రంగాలుగా గుర్తింపును పొందిన విద్య, వైద్య మరియు రాజకీయ రంగాలు నేడు అవినీతి పునాదులపై తమ ఉనికిని చాటుకుంటున్నాయి.రేపటి భావి భారత భవిష్యత్తు ఈ అవినీతి పునాదుల మీదే నిర్మితం కాబోతుందా... అనే సందేహం కలుగుతుంది, ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే. సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంతో అవినీతి విడదీయలేనంతగా పెనవేసుకుపోయి తన ప్రభావాన్ని చూపెడుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.
ప్రజలను ముందుండి మంచి భవిష్యత్తు వైపు నడిపించవలసిన నాయకులు, ప్రజలను మరియు చట్టాలను పరిరక్షించవలసిన ప్రభుత్వ ఉన్నతాధికారులు, " వైద్యో నారాయణో హరిః " అని కొనియాడబడే వైద్యులు, వేల కోట్లకు అధిపతులైన పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, ముఖ్యంగా సామాజినికి విలువలు నేర్పవలసిన విద్యాల యాలు అవినీతి కోరల్లో చిక్కుకోవడం భావి భారతమంతా అవినీతిమయం కాబోతుందనే సంకేతానికి దారితీస్తుంది. పెద్ద పెద్ద డిగ్రీలు చదువుకోని సామాన్యులలో కంటే, విశ్వవిద్యాలయాల్లో పెద్ద పెద్ద చదువులు చదువుకుని పెద్ద స్థాయి ఉద్యోగాల్లో ఉన్నవారిలోనే ఈ అవినీతి మూలాలు ఉండటం అందరిని ఆశ్చర్యపరిచే విషయం. ప్రస్తుతం అన్ని వృత్తులు లాగానే అవినీతి కూడా కొంతమందికి పూర్తిస్థాయి జీవనోపాధి వృత్తిగా మారుపోతుందంటేనే అర్థం చేసుకోవచ్చు సమాజంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో. అవినీతి అణిచివేతకు ప్రభుత్వాలు అనేక చట్టాలను రూపొందించినప్పటికీ వాటిని అమలు పరచడంలో పారదర్శకత లేకపోవడం వల్ల అవినీతి సమాజంలో రోజురోజుకు ఉగ్రరూపం దాలుస్తుంది. దేశ ప్రగతికి అడ్డంకిగా మారుతున్న ఈ అవినీతి కలుపు మొక్కను సమాజం నుంచి నిర్మూలించాలంటే ప్రజలు , సమాజంలోని వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు పరస్పర సహకారంతో చిత్తశుద్ధితో కలిసి పని చేయాలి. నైతిక విలువలను విస్మరిస్తే, దేనినైనా చాలా సులభంగా సాధించవచ్చు మరియు చాలా వేగంగా అభివృద్ధి చెందవచ్చు. కానీ, ఏదో ఒక రోజు అవినీతిగా సంపాదించిన సంపద కంటే కొన్ని రెట్లు విలువైన పరువు ప్రతిష్టలు నడిరోడ్డులో నిట్ట నిలువుగా కూలి, కుటుంబ సభ్యుల ముందు, స్నేహితుల ముందు,సమాజం ముందు దోషులుగా నిలబడవలసిని పరిస్థితి వస్తుంది. అందుకే, అక్రమార్జనతో ... తస్మాత్ జాగ్రత్త.

.ననుబోలు రాజశేఖర్,
9885739808

# రాహుల్ చైనా ఎంట్రీ వ్యాఖ్యలు..

## మండి పడ్డ కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



ఢిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ మండిపడ్డారు. భారత్– చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత తప్పుడు ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్–చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రసంగంలో తప్పుడు ఆరోపణలు చేశారంటూ రాజ్నాథ్ సింగ్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు. ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేస్తున్నారు. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ఆయన బాధ్యతారహిత రాజకీయాలకు పాల్పడడం విచారకరం. ఆయన చరిత్రపై అవగాహన పెంచుకోవాలి అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో రాహుల్ గాంధీ.. భారత్ భూభాగాలు, మేకిన్ ఇండియా గురించి ప్రస్తావించారు. చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయనే విషయాన్ని ప్రధాని మోదీ ఖండించారు. దీనిపై ఆర్మీ చీఫ్ వాస్తవం మాట్లాడారు. చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయని ఆయన అన్నారు అని రాహుల్ అన్నారు. అదే విధంగా తయారీ రంగంలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందన్నారు. ఆ దేశానికి చెందిన మోటార్లు, బ్యాటరీలు, ఆప్టిక్స్ దిగుమతులపై ఇప్పటికీ భారత్ ఆధారపడటాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రధాని మోదీ చేపట్టిన మేకిన్ ఇండియా విఫలం కావడం వల్లే బీజింగ్ నుంచి వస్తువులు దేశంలోకి వస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# పేదల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాం

● పదేళ్ల పాలనలో 25 కోట్ల మంది పేదరికాన్ని జయించారు ● ఆయిష్మాన్ భారత్ పథకంతో పేదలకు రూ. 1.20 లక్షల కోట్లు ఆదా ● డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం ● మౌళిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం ● ఐదేళ్లలో 12 కోట్ల మందికి తాగునీటి వసతి కల్పించాం ● త్వరలో పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు..? ● రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంలో ప్రధాని మోదీ ప్రకటన..



న్యూఢిల్లీః దేశ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గనున్నాయని పార్లమెంట్ సాక్షిగా ప్రధాని ప్రకటించారు. లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగం పై ధన్యవాదాల తీర్మానం గురించి ప్రధాని మాట్లాడుతూ.. నాలుగోసారి దేశ ప్రజలు తనను ఆశీర్వదించారని, దీనితో దేశాన్ని మరింత అభివృఎద్ధి పథంలోకి తీసుకెళ్లే బాధ్యత తమపై ఉందన్నారు. ఆయ్ష్మాన్ భారత్ పథకంతో పేదలకు రూ. 1.20 లక్షల కోట్లు ఆదా అయిందన్నారు. పదేళ్లలో ఎలాంటి స్కాములు జరగలేదని, అవినీతి రహిత పాలన తాము అందించామని పీఎం అన్నారు. యువత ఆకాంక్షలను నెరవేరుస్తూ తమ పాలన సాగుతుందన్నారు.

అలాగే దేశ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్ లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లు ప్రధానమంత్రి తెలిపారు. బడ్జెట్ పై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, అలాంటి విమర్శలను కూడ తాము పొగడ్తలుగా భావిస్తామని ప్రధాని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా తమ పాలన సాగుతుందని, అందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. గత పదేళ్ల పాలనలో 25 కోట్ల మంది పేదరికాన్ని జయించారని, అదే తాము సాధించిన ఘన విజయంగా చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదన్నారు.

పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం

ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. కొందరు శీష్ మహల్ నిర్మాణం కోసం అవినీతి చేస్తారు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయ్ష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగింది

మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృ ఎద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయావుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాంఅని ప్రధాని వివరించారు.

ఎన్డీఏ పాలనలో పేదలు, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చామని, ఐదేళ్లలో 12 కోట్ల మందికి తాగునీటి వసతి కల్పించామన్నారు. 4 కోట్ల మంది పేదలకు గృఎహ వసతి కల్పించామని, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు చేరువ చేశామని పీఎం ప్రకటించారు. ఇక విపక్ష నేతల గురించి మాట్లాడిన మోడీ సెటైర్లు వేశారు. కొందరు నేతలు పేదలతో ఫొటో సెషన్ చేస్తున్నారని, పార్లమెంట్లో పేదలపై జరిగే చర్చలో మాత్రం పాల్గొనరన్నారు. తాము బూటకపు హామీలు ఇవ్వలేదని, పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించామన్నారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వార గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ఎన్నో చర్యలు చేపట్టమన్నారు. అంతేకాదు డిజిటల్ లావాదేవీలతో పారదర్శకత తీసుకొచ్చామని, స్వచ్ఛ్ భారత్ లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. అలాగే చెత్త నుంచి సంపద సృఎష్టిస్తున్నట్లు, ఏదిఏమైనా ప్రపంచ పటంలో దేశ ఖ్యాతిని నలుమూలలా చాటిచెప్పడమే తమ ముందున్న లక్ష్యంగా పీఎం ప్రకటించారు.

గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని ప్రధాని మోదీ తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం నింపింది. మరోసారి మా ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు కృఎతజ్ఞతలు. వికసిత్ భారత్ సాధనే మా ప్రభుత్వ లక్ష్యం. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాం. గత ప్రభుత్వాలు గరీబీ హఠావో అని నినాదాలు మాత్రమే చేశాయి. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృఎష్టిసారించారు. మేం మాత్రం ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇవ్వడంపై దృఎష్టి పెట్టాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకుపైగా మరుగుదొడ్లు కట్టించాం.

కొందరు నేతలు పేదల గుడిసెల వద్ద వారితో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తారు. సభలో పేదల గురించి మాట్లాడితే.. ఫొటోలకు ఫోజులిచ్చిన నేతలు మోహం విసుగ్గా పెడతారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే.. గ్రామాలకు 16పైసలే చేరుతోందని గతంలో ఓ ప్రధాని వాపోయారు. అప్పట్లో ఢిల్లీ నుంచి గల్లీ వరకూ ఒకే ప్రభుత్వం ఉన్నా అదే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోంది. నగదు బదిలీ ద్వారా నేరుగా ప్రజలకే ఇప్పుడు సొమ్ము అందుతోంది

## రూపాయి పతనం ఎవరికీ లాభం? ఎవరికీ నష్టం?

(తేజస్వి )




రూపాయి విలువ ఊహించని స్థాయిలో పడిపోవడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయ అంశంగా మారింది. ముఖ్యంగా ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెక్సికో, కెనడా, చైనా వంటి దేశాలపై టారిఫ్ లు విధించడం రూపాయి క్షీణతకు కారణమని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ టారిఫ్ లు పెంచడం వల్ల అంతర్జాతీయ వాణిజ్య ముప్పు వచ్చే ప్రమాదం ఉందని మోర్గాన్ స్టాన్లీ ఆందోళన వ్యక్తం చేసింది కూడా. ఆర్బి ఎల్ బ్యాంక్ ట్రెజరీ హెడ్ , ఇదే పరిస్థితి ఇంకో 6-8 వారాలు ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు కూడా. ఈ నేపథ్యంలో అసలు రూపాయి పతనానికి గల కారణాలు ఏమిటి ? ఇది సామాన్యులపై ఎటువంటి ప్రభావం చూపించే అవకాశం ఉండొచ్చు? దీని వల్ల లాభపడే రంగాలు ఉన్నాయా? అన్నది వివరంగా చూద్దాం. డాలర్ విలువ బలపడుతూ ఉండటం రూపాయి విలువ పడిపోవటానికి ఒక కారణం. ఒక పక్క అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ అమెరికన్ డాలర్ విలువ పెంచడంలో వ్యూహాత్మక చర్యలు తీసుకుంటూ ఉంది. ఇంకో పక్క భారతదేశంలో విదేశీ మారక ద్రవ్య నిలువు 2022 లో 58 లక్షల కోట్లు ఉంటే, 2023 కి ఆ మొత్తం 48 లక్షల కోట్లకు పడిపోయింది. ఈ విదేశీ మారక ద్రవ్య నిలువలు తగ్గిపోతూ ఉండటం వల్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఊహించిన స్థాయిలో రూపాయిని నియంత్రించలేకపోతుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన దగ్గర ఉన్న విదేశీ మారక ద్రవ్య నిలువలను వినియోగించినా అది తాత్కాలిక పరిష్కారం అవుతుంది తప్ప శాశ్వత పరిష్కారం అయితే కాదు. రెండో విషయానికి వస్తే చమురు దిగుమతుల్లో భారత దేశం మూడవ స్థానంలో ఉంది. 2022 -23 లో మన చమురు దిగుమతుల ఖర్చు 12 లక్షల కోట్లు ఉంటె, ఇప్పుడు రూపాయి విలువలో వచ్చిన మార్పు వల్ల 56 వేల కోట్ల అదనపు భారం పడే అవకాశం ఉంది. దీని ప్రభావం ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. ఫలితంగా వాణిజ్య లోటు, ద్రవ్యోలణం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థకు ఊహించని భారంగా మారతాయి. ఇప్పుడు ఓ రకమైన అనిశ్చితకరమైన ఆర్థిక వాతావరణం ఉన్న నేపథ్యంలో ఎక్కువమంది డాలర్ ను సేఫ్ ఆప్షన్ గా అనుకోవడం వల్ల కూడా డాలర్ విలువ బలపడుతూ, రూపాయి,అలాగే ఇతర కరెన్సీలు కొంత బలహీనపడుతున్నాయి. అయితే ఈ రూపాయి పతనమవుతున్న వాతావరణం ఓ వైపు ఉంటె దీని వల్ల లాభపడే రంగాలు కూడా ఉన్నాయి. ఏ సంస్థలైతే విదేశాల్లో ఉన్న వారికి సాఫ్ట్ వేర్ ఉత్పత్తులు, అవుట్ సోర్సింగ్ సేవలు అందిస్తాయో వాటికి మాత్రం ఇది లాభకరమైన పరిణామమే. దీని వల్ల వారి చెల్లింపులు కూడా డాలర్లో ఉండటం వల్ల ఎక్కువ లాభపడే అవకాశం ఉంది. విదేశాలకు వస్త్రాలు ఎగుమతి చేసే సంస్థలకు కూడా డాలర్ విలువ పెరిగి రూపాయి విలువ తగ్గడం లాభదాయకమే. మెడిసిన్ రంగంలో మందులు విదేశాలకు ఎగుమతి చేసే సంస్థలకు కూడా భారి చెల్లింపులే ముడతాయి. విదేశాలకు ఆటోమొబైల్ విడి భాగాలను ఎగుమతి చేసే సంస్థలు, పెట్రో ,కెమికల్ పరిశ్రమలు ,రత్నాలు ఆభరణాల పరిశ్రమలు కూడా దీని వల్ల లాభపడే అవకాశాలు ఉన్నాయి. ఇక రూపాయి విలువ పతనం కావడం వల్ల వచ్చే నష్టాలను గమనిస్తే దీని వల్ల వచ్చే ద్రవ్యోల్బణ వల్ల ధరలు పెరిగే అవకాశం ఎక్కువ. ధరలు పెరిగితే కొనుక్కునే వారు తగ్గిపోతారు. దాని ద్వారా సగటు కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. ఈ సందర్భంలో విదేశాల నుండి ఏ కంపెని అయినా ఋణం తీసుకుంటే దాని మీద కూడా భారం పడుతుంది.దీని వల్ల పెట్టుబడులు కూడా తగ్గిపోతాయి.




# లెక్క ఎక్కడ తప్పింది?

● 61 శాతం పైగా రావలసిన బీసీలు 46.3 శాతానికే ఎలా తగ్గింది ● గత ప్రభుత్వం 26 కులాలు ఓసి లో కలపడంతోనే ఓసిల శాతం పెరిగిందా? ● ప్రభుత్వంపై బీసీ మేధావుల అనుమానం ● బీసీలు తగ్గి ఓసీలు పెరగడంపై బీసీ సంఘాల ఆగ్రహం ● బీసీలు తగ్గడంపై అనుమానం వ్యక్తం చేస్తున్న ప్రతిపక్షాలు ● మా హయాంలో ఒకేరోజు సర్వే చేస్తే 61 శాతం బీసీలు 45 రోజులు సర్వే చేస్తే 43.3 ఎలా వస్తుందన్న కేటీఆర్ ● కుల గణనపై బిఆర్ఎస్ విమర్శలకు బిజెపి మద్దతు ● ఏఐ టెక్నాలజీతో సర్వే చేయాలన్న ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ




### సర్వే తీరు..

జనగణనలో తొలిసారి కుల గణన 96.9% (3.54 కోట్ల మంది) ప్రజలు సర్వేలో పాల్గొనడం విశేషం సర్వే నిర్వహణలో 1.03 లక్షల గణకులు పాల్గొన్నారు

కేవలం 50 రోజుల్లో తక్కువ ఖర్చుతో సర్వే పూర్తి బీసీలకు రాజకీయ, సామాజిక అవకాశాల కోసం డేటా ఆధారంగా ప్రణాళికలు ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో బీసీ జనాభా 46.25 శాతంగా ఉంది. ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం, ఓసీలు 15.79 శాతం ఉన్నారు. సర్వేలో వెల్లడైన వివరాల ప్రకారం, తెలంగాణలో మొత్తం 1,15,79,457 కుటుంబాలు ఉన్నాయి. ఈ సర్వేలో 1,12,15,134 (96.4 శాతం) కుటుంబాలు పాల్గొన్నాయి. సర్వేకు దూరంగా 3,64,323 (3.1 శాతం) కుటుంబాలు ఉన్నాయి. సర్వేలో 3,54,77,554 కోట్ల జనాభా పాల్గొంది. సర్వేకు దూరంగా 16,00,000 మంది ఉన్నారు.

జనాభాలో పురుషులు 1,79,21,183 (50.51 శాతం) మంది, మహిళలు 1,75,42,597 (49.45 శాతం) మంది ఉండగా, థర్డ్ జెండర్ 13,774 (0.04 శాతం) మంది ఉన్నారు.

సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీ జనాభా 1,64,09,179 (46.25 శాతం), ఎస్సీ 61,84,319 (17.43 శాతం), ఎస్టీ 37,05,929 (10.45 శాతం), ఓసీ 47,21,115 (13.21 శాతం), ముస్లిం బీసీ 35,76,588 (10.08 శాతం), ముస్లిం ఓసీ జనాభా 8,80,424 (2.48 శాతం) ఉన్నారు.

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన బీసీ గణన సర్వే తప్పులు తడకగా కనిపిస్తోంది. 2014 ప్రభుత్వ హాయంలో ఒకేరోజు సర్వే నిర్వహించగా 61 శాతం బీసీల లెక్క తేలగా సుమారు నెలన్నర సర్వే చేసి 46.3 శాతం ఎలా వస్తుందని అనుమానాలు తలెత్తుతున్నాయి. పదేళ్ల క్రితమే 61 శాతం బీసీల జనాభా ఇటీవల ప్రభుత్వం చేసిన సర్వే కు చాలా తేడా ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీల లెక్కపై మరోసారి పునర్ సమీక్షించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం చేసిన సర్వేను ఒకవైవు బీసీ సంఘాలు మేధావులు రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నప్పటికీ మంగళవారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం చేసిన సర్వే ఆధారంగా బీసీ జనగణన లెక్కలు తేల్చింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇటు బీసీ సంఘాలు మేధావులతో పాటు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఎదురుకోక తప్పడం లేదు. జనాభా దామా షా నిష్పత్తి ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల లో రిజర్వేషన్లు కల్పించే లక్షంతో రాష్ట్ర ప్ర భుత్వం సామాజిక, రాజకీయ, -ఆర్థిక, విద్య, ఉపాధిపై నిర్వహించిన సమగ్ర కులగణన స ర్వే నివేదిక ప్రభుత్వానికి అందింది. ఈ అం శంపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆదివారం నివేదికను అందజేసింది. మంత్రిమండలి ఆ మోదించిన వెంటనే అదే రోజు ప్రత్యేకంగా అ సెంబ్లీ సమావేశమై దీనికి చట్టబద్ధత కల్పించనున్నది. బీసీ కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ తో సహా ఇతర రాజకీయ పార్టీలతో పాటు బీసీ ఉద్యమ కుల సంఘాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని, అసెంబ్లీలో లఘు చర్చతో లాభం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు ?.మేమెంతుంటే మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని అయితే.ఆ ప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు.. మొత్తం కలిపి 56 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని, 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇళ్లు... 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని, 2014 లో కేసీఆర్ నిర్వహించిన సమగ్ర సర్వే లో 1.03 కోట్ల ఇళ్లు,3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది..అప్పుడు నాలుగేళ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇళ్ళు పెరిగాయని, 2014-2024 వరకు పదేళ్ళలో ఎన్ని ఇళ్ళు ఎంత జనాభా ఉండలి? ఎన్ని కుటుంబాలు పెరగాలి?

కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇళ్లు ఉన్నాయని చేబుతుంది. జనాభా మూడు కోట్ల 70 లక్షలు అని చెవ్తుంది.

2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇల్లు పెరిగితే... 2014 నుంచి పదేళ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాల్సి ఉంది. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరం అని బీసీ మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇది కరెక్టా అని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చేసుకుని చెప్పాలని సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లాంటి నేతలే డిమాండ్ చేశారు. ఈ కాకి లెక్కలతో అయినా బీసీల రిజర్వేషన్ల పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలనే డిమాండ్ పెరుగుతోంది. తక్షణమే రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, కాంగ్రెస్ పార్టీ ఇదే తరహా మోసాన్ని బీహార్, కర్నాటకలో చేసింది. తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నదని, సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కవ తేలింది. ఈ సర్వేలో చాలా ఎక్కువ కనిపిస్తోంది. దీని వెనుక మతలబు ఏమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా అని రాష్ట్ర ఉత్పన్నమవుతోంది. ఇదిలా ఉండగా బీసీ వాదాన్ని వినిపిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను కొందరు బీసీ సంఘాల నేతలు కలిశారు. గత ఆరు నెలలుగా రాష్ట్రంలో బీసీ వారు ముద్దు ఉద్యమతమవుతున్న నేపథ్యంలో బిసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనంటూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ధర్నా ఏర్పాటుచేసి ఆ కార్యక్రమంలో పాల్గొని బీసీ వాయిస్ ను వినిపించారు. తెలంగాణ జాగృతి ఉద్యమాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేసింది.



అసెంబ్లీలో లఘు చర్చతో లాభం లేదని, స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను పెంచడం కోసం బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. మేమెంతుంటే... మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని, కాబట్టి ఆ ప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు... మొత్తం కలిపి 56 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని స్పష్టం చేశారు. రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇళ్లు... 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలింది. 2014 లో కేసీఆర్ నిర్వహించిన సమగ్ర సర్వేలో 1.03 కోట్ల ఇళ్లు, 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలింది. అప్పుడు నాలుగేళ్ల వ్యవధిలో చేసిన సర్వేలోనే 20 లక్షల ఇళ్ళు పెరిగాయి. 2014 నుంచి2024 వరకు పదేళ్ళలో ఎన్ని ఇళ్ళు ఎంత జనాభా ఉండాలి? ఎన్ని కుటుంబాలు పెరగాలి ? కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కుల సర్వే కోటి 15 లక్షల ఇళ్లు, 3.7 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని ప్రభుత్వం చెబుతోంది. 2011 నుంచి 14 వరకు 20 లక్షల ఇల్లు పెరిగితే... 2014 నుంచి పదేళ్లలో సుమారు 60 లక్షల కుటుంబాలు పెరగాలి. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46.2శాతం ఉన్నట్లు తేల్చడం బాధాకరం. ఇది కరెక్టా అని సీఎం రేవంత్ రెడ్డి గుండెమీద చెయ్యి వేసుకొని చెప్పాలి. అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఇదే తరహాలో బీహార్, కర్నాటకలో మోసం చేసిందని, తెలంగాణలో కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తున్నదని, సకల జనుల సర్వేలో ఓసీల జనాభా చాలా తక్కవ అని తేలిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ సర్వేలో చాలా ఎక్కువ కనిపిస్తోందని అన్నారు. దీని వెనుక మతలబు ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ఓసీల జనాభా పెరిగి బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా తగ్గుతుందా ? అని ప్రశ్నించారు. సకల జనుల సర్వే ద్వారా కేసీఆర్ మొదటి అడుగు వేశారని, సకల జనుల సర్వే డేటా ఆధారంగా కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ చేసిన సర్వే తప్పులతడఖగా ఉందని ఎండగట్టారు. సర్వే సరిగ్గా జరగలేదని ప్రతి ఒక్కరి మనసుల్లో ఉందని, తమ ఇళ్లకు సర్వే కోసం రాలేదని ప్రతీ గ్రామంలో చాలా మంది అంటున్నారని వివరించారు. సర్వే సరిగ్గా జరగకపోతే డేటా వాస్తవమైనదా కాదా అన్న అనుమానాలు కలుగుతు న్నాయని, బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం సర్వే డేటాను సమీక్షకు పెట్టాలని సూచించారు. 3.5 కోట్ల సర్వే పత్రాలను ప్రజల స్క్రూటినీకి అందుబాటులోకి పెట్టాలని, స్క్రూటినీకి 15 రోజుల సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు చేసిన ఉద్యమాల వల్ల బీసీ జనాభా వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేసిందని, దీన్ని ప్రజాస్వామికవాదులంతా స్వాగతించాలని అన్నారు. తెలంగాణ జాగృతి ఉద్యమాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేసిందని, డెడికేటెడ్ కమిషన్ ద్వారానే కులగణన జరగాలని కోరినా ప్రభుత్వం ప్లానింగ్ శాఖ చేత సర్వే చేయించిందని అన్నారు.

మరోవైపు, పెద్దపల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. కేసీఆర్ అసలు అసెంబ్లీకి ఎందుకు రావాలి ? మీరేమైన చక్కనైన పనిచేస్తే, నిజాయితీగా పనిచేస్తే, ప్రజలకు పనికొచ్చే పని చేస్తే కచ్చితంగా కేసీఆర్ వస్తారు. అడుగుతారు. మిమ్మల్ని కడుగుతారు. కానీ మీరు మాత్రం ప్రతీ ఒక్క వర్గాన్ని మోసం చేస్తున్నారు అని అన్నారు. హామీలన్ని విస్మరించిందని, రాజ్యాంగంపై ప్రమాణం చేసి జనవరి 26న రాత్రి రైతు బంధు నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటి వరకు విడుదల చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇవ్వకుండా మొత్తం తెలంగాణను ఎండబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ మీద అక్కసుతో తెలంగాణ రైతాంగం నోట్లో మట్టికొడుతున్నారని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించి బీసీ గణన తప్పులతలపై విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వ నిన్న ప్రకటించిన నివేదిక తప్పుల తడకలా ఉందని రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. హడావిడిగా సర్వే చేసి ఎన్నికల కోసం తప్పుడు నివేదికలను ప్రకటించారని, తమ అంచనా ప్రకారం తెలంగాణ జనాభా 4 కోట్లకు పైగా ఉంటుందన్నారు.ఓటర్లు 3 కోట్ల 40 లక్షల మందికి పైగా ఉన్నారని, ప్రభుత్వం చిల్లర వ్యవహారాలతో ఉద్యమాలు పుట్టుకు వస్తున్నాయని, బీసీల జనాభా 60 శాతానికి పైగా ఉండాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.2011 కంటే ఇప్పుడు ముస్లింల జనాభా తగ్గినట్లు చూపించారు. బిహార్ లో బీసీల జనాభా 10 శాతం పెరిగినట్లు చెప్పి కులాల వారీగా జాబితా ఇచ్చారని,సంవత్సరం వరకు కాలయాపన చేసి ఇప్పుడు హడావుడి చేస్తున్నారు.4వేల పేజీల నివేదికను ఎమ్మెల్యేలు ఎప్పుడు ప్రిపేర్ కావాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి చేతులు.దులువుకుంటారు.బీజేపీతో మాట్లాడి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో.42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని,.మీ ఎమ్మెల్యేలు ఎన్ని బాధలు పడుతున్నారో చూస్తున్నాం అని తెలంగాణలో కులాల మధ్య కొట్లాటలు పెడుతున్నారని,.మాకు ట్యాబ్ లు ఇస్తే మేము సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని,.తెలంగాణలో మరో బీసీ ఉద్యమం వస్తుందని హెచ్చరించినట్టు తెలిసింతెలిసిందికులగణన విషయంలో తదుపరి కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుందని అందరూ భావించారని,.విషయాలనే ప్రకటన రూపంలో కౌన్సిల్లో చెప్పడం ద్వారా ఉపయోగమేమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలను, బీసీ ముస్లింల జనాభాను వేరు చేసి ప్రభుత్వం చెబుతుందని, ఇది కేవలం జనాభాను తక్కువ చేసి చూపించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు. ఇంతవరకు కచ్చితంగా డేటానే లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. 2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. అంతర్జాతీయంగా, దేశీయంగా 10 సంవత్సరాలలో సగటున 13.5 శాతం జనాభా పెరుగుతుందన్నది అంచనా. ఆ లెక్కన ఇప్పుడు తెలంగాణ జనాభా 4 కోట్ల 18 లక్షలు ఉండాలి. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఎస్సీ ఎస్టీ బీసీల జనాభా తగ్గినట్లు, ఓసీల జనాభా కనిపిస్తుంది. అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది ? అని ప్రశ్నించారు. తమ ఇళ్లకు సర్వే చేయడానికి ఎన్యుమరేటర్లు రాలేదని ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. కాబట్టి మరోసారి వారి వివరాలను సేకరించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

### 26 కులాలు ఓసిలో కలపడంతోనే ఓసిల శాతం పెరిగిందా?

తెలంగాణ రాష్ట్రంలో కుల గణనలో బీసీ జనాభా తగ్గి ఓసి జనాభా పెరిగిందని విమర్శలు జరుగుతున్న నేపథ్యంలో 26 కులాలను ఓసిలో చేర్చడమే కారణమా అనే విషయం కూడా పరిగణలోకి తీసుకోవాలి. తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ హయంలో రాష్ట్రంలో ఒకేరోజు సమగ్ర కుటుంబ సర్వే జరిగింది. ఈ సర్వేలో రాష్ట్రంలో ఓసిల జనాభా తక్కువగా తేలడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ప్రాంతానికి వలస వచ్చినవారు ప్రభుత్వం బీసీ కులాల నుండి ఓసి జాబితాలో చేర్చారు. 26 కులాలలో ప్రధానంగా శెట్టిబలిజ, గవర, తూర్పుకావు, కొప్పుల వెలమ, పోలినాటి వెలమ, కాలింగ తొందర వురకుల, అచ్చు కట్ల, సొండి/ సోండియా, ఆగరు, బందర కులాలతోపాటు మొత్తం 26 కులాలకు చెందిన వారు ఉన్నారు. వీరు ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ ప్రతి పరిధిలోని ఎల్బీనగర్, మల్కాజ్ గిరి, ఉప్పల్, కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, పటాన్ చెరువు, సనత్ నగర్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో జనాభా అధికంగా ఉండగా ఉమ్మడి మెదక్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల సైతం కలిపి ప్రభుత్వం ఓసి కులాల జాబితా లో కలిపిన సమయంలోనే సుమారు 23 లక్షల మంది ఉంటారని అంచనా. ప్రస్తుతం ఆ జనాభా పెరిగి సుమారు 30 లక్షల మంది 26 కులాలకు చెందిన వారు ఓసి కులాలలో కలపడంతో జనాభా పెరుగు పెరగవచ్చని చెప్పవచ్చు. అయితే తమను అన్యాయంగా రాష్ట్రం విడిపోయిన తర్వాత బీసీ కులాల వారిని ఓసి కులాల్లో చేర్చి కష్టపరిచారని ఆ కులాలకు చెందిన వారు ఇంకా ఉద్యమబాటలోనే ఉన్నారు.తమకుఅన్యాయంజరిగిందనిసుప్రీంకోర్టుకు వెళ్లారు.

రాష్ట్ర ప్రభుత్వానికి తాము సమర్పించనున్న కులగణన సర్వే నివేదికలోని అంశాలను మంతివర్గ ఉప సంఘం చైర్మన్, మంత్రి ఉత్తమ్, తన సహచర సభ్యులు మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి మీడియాకు వెల్లడించారు. బీ సీల జనాభా 56.33 తేలింది. ఇందులో బీసీ లు 46.25శాతం కాగా బీసీ ముస్లింల జనాభా 10.08శాతంగా తేలింది. మొత్తంగా బీసీల జనాభా56.33శాతంగా లెక్క తేలింది. అలాగే ఎస్సీలు 17.43 శాతం, ఎస్టీలు 10.45 శాతం, ఓసీ ముస్లింలు 2.48 శాతం, అగ్రకులాలు 13.31 శాతం మేరకు ఉన్నట్లు నివేదికలో తేలినట్టు మంత్రివర్గ ఉపసంఘం వెల్లడించింది. ఏడాది క్రితం మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు అసెంబ్లీలో తీర్మాణం చే సి ఏడాది లోగా కులగణన సర్వేను పూర్తిచేసి ప్రభుత్వం తన చిత్తశుద్దిని నిరూపించుకుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి, అన్నారు. సరిగ్గా ఏడాది కిందట రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వేకు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో యాభై రోజుల వ్యవధిలో కులగణన పూర్తి చేయడం చరిత్రాత్మకమని మంత్రివర్గ సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మన్ దామోదర రాజనరసింహ, సభ్యులు పొన్నం ప్రభాకర్, సీతక్కలు అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలో కులగణన, దాని ఆవశ్యకతలను వివరిస్తూ ఈనెల 4వ తేదీన ఉదయం పది గంటలకు కేబినెట్ సబ్ కమిటీ నివేదికపై మంత్రి వర్గ సమావేశం నిర్ణయం తీసుకుంటుందని, అదే రోజు పదకొండు గంటలకు శాసనసభలో చర్చ జరుగుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,54,77,554 మందిని 50 రోజుల వ్యవధిలో సర్వే నిర్వహించి రికార్డును నమోదు చేసిందని ప్రభుత్వం ప్రకటించింది. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత, లోక్సభలో ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు రావడం చరిత్రాత్మక అంశంగా ఆయన అభివర్ణించారు. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సర్వే వివరాలను వెయ్యిపేజీలతో కూడిన పుస్తకం రూపంలో ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర నోడల్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఆదివారం మధ్యాహ్నం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గ ఉప సంఘానికి అందజేశారు. సామాజిక న్యాయానికి వేస్తున్న పెద్ద పీట వేసేందుకు ఈ సర్వే ఇతోధికంగా ఉపయోగపడుతుందని ప్రభుత్వం ప్రకటించింది.

**యాభై రోజుల్లో సర్వే పూర్తి :** కులగణన సమగ్ర సర్వే కార్యక్రమం యాభై రోజుల్లో పూర్తిచేసి రికార్డు సృష్టించినట్లు మంత్రులు ప్రభుత్వ మధుప్రియ పడింది. సరిగ్గా ఏడాది క్రితం నిర్ణయం తీసుకుని ఏడాదిలోపే దానికి చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న సాహసోపేత నిర్ణయంగా వారు అభివర్ణించారు. సర్వేకు 96.9 శాతం మంది సహకరించారని, 3.54కోట్ల మంది సర్వేలో పాల్గొని తమ పూర్తి వివరాలు అందజేశారని, కేవలం 3.01 శాతం (16 లక్షల మంది) వివిధ కారణాల వల్ల సర్వేలో పాల్గొనలేకపోయారని తెలిపింది.

### దేశంలోనే రికార్డు..

కర్నాటక, బీహార్ సర్వేలను అధ్యయనం చేసి ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కులగణన సర్వే పూర్తిచేసిందని మంత్రులు చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన అతిపెద్ద సర్వే ఇది అన్నారు. సర్వేలో 94,863 మంది ఎన్యూమరేటర్లు, 9,628 మంది సూపర్వైజర్లు, 94,261 ఎన్యూమరేటర్ బ్లాక్స్లో 96.9% తెలంగాణ కుటుంబాలను కేవలం యాభై రోజుల్లో పూర్తి చేసి దేశంలోనే రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వం అభిప్రాయపడింది.

### సర్వేకు సవాళ్ళు..

కుల గణన సర్వేను అడ్డుకునేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించినప్పటికీ ప్రజల సహకారంతో దానిని విజయవంతం చేశామని మంత్రులు తెలిపారు. సర్వే విషయంలో తప్పుడు ప్రచారాలు, హైకోర్టులో పిల్లు దాఖలు కావడం వంటివి ఎదురు అయ్యాయని వారు వివరించారు. కానీ, న్యాయస్థానం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునివ్వడంతో సర్వే సమగ్రంగా కొనసాగిందన్నారు. 1.03 లక్షల ఇళ్లు తలువులు వేసి ఉండటం, 1.68 లక్షల కుటుంబాలు మొదట్లో పాల్గొనడానికి సంకోచించడం, 84,137 ఇళ్లు నివాసేతరంగా ఉండటం వంటి సమస్యలు సర్వేలో ఎదురైనట్లు వివరించారు.



## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులపై సీఎం రేవంత్ రియాక్షన్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. వాళ్లకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం వెనుక గల కారణాన్ని ఆయన వివరించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అవడం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు అసెంబ్లీ కార్యదర్శి. ఫిరాయింపు మీద లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా ఈ వివాదంపై స్పందించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రొసీజర్‌లో భాగంగానే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఈ రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ నిర్ణయంతో ప్రధాని మీద ఒత్తిడి పెరుగుతుందన్నారు. అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలనే డిమాండ్ రానుందన్నారు రేవంత్. భవిషత్తులో ఈ రోజు తాము ప్రవేశపెట్టే డాక్యుమెంట్ రిఫరెన్స్ తీసుకోవాలన్నారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ తామే చేశామన్నారు. 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలన్నారు సీఎం. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణన చేయడం లేదన్నారు రేవంత్. కులగణన వల్ల 76 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. కులగణన చేసి చరిత్ర సృష్టించామన్నారు సీఎం రేవంత్. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత లేదని సీరియస్ అయ్యారు ముఖ్యమంత్రి. బీఆర్ఎస్‌ను తాము పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా అని ప్రశ్నించారు రేవంత్. బీసీ రిజర్వేషన్ల మీదా ఆయన రియాక్ట్ అయ్యారు. కోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ డెసిషన్ తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు
# అభిప్రాయ సేకరణ నిరంతరం

- లబ్ధిదారుల నుంచి సేకరించిన సర్వే ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలి
- పథకాల అమలులో ఏ స్థాయిలో కూడా సిబ్బంది, ఉద్యోగుల అలసత్వం కనిపించకూడదన్న సిఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జర గాలని... ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సిఎం సమీక్షించారు. కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో అక్కడక్కడా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలపై ప్రజల స్పందనలో అసంతృప్తి వ్యక్తం చేసిన సదరు లబ్ధిదారుల వద్దకు వెళ్లి కారణాలు విశ్లేషించాలని సూచించారు. వ్యక్తుల వల్ల గాని, వ్యవస్థలో లోపాల వల్లగాని సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని..అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని సీఎం స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో ఎక్కడైనా అవినీతి జరిగితే...గ్యాస్ ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సిఎం సూచించారు.

**రసాయన ఎరువుల వాడకం, పురుగు మందుల వినియోగం తగ్గించాలి...**

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై సమీక్ష సందర్భంగా రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంపై అధికారులతో సిఎం చర్చించారు. రాష్ట్రంలో పంటల సాగు విషయంలో రైతులను కొత్త సాగు పద్దతుల వైపు తీసుకువెళ్లాలని సిఎం సూచించారు. టెక్నాలజీ ఉపయోగాలు రైతులకు వివరించి..వారిని ప్రోత్సహించాలన్నారు. ఏపి పంటలకు ఎంత మొత్తంలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు...వాటి ప్రభావం వంటి అంశాలపై సమాచారం సేకరించాలన్నారు. మితిమిరిన స్థాయిలో రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించాలన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో విపరీతంగా పురుగు మందులు వాడడం వల్ల....క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిందని....ఇది ఎంతో ప్రమాదకరం అన్నారు. పురుగు మందులతో పాటు డ్రోన్ల ద్వారా లిక్విడ్ రూపంలో ఎరువులను పిచికారీ చేసే విధానాలను అమలు చేయాలన్నారు. తద్వారా తక్కువ ఎరువులు, పురుగు మందులతో సాగు సాధ్యం అవుతుందని సిఎం అన్నారు. ఈ విధానాల అమలుకు పంటలు, రైతులు, ప్రాంతాల వారీగా సమాచారం సేకరించి..వాటిని డాటా ఎనలటిక్స్ ద్వారా విశ్లేషించి రైతులకు సూచనలు చేయాలని సిఎం అన్నారు.




**ఉదయం 7 గంటలకు పింఛన్లు పంపిణీ మొదలు పెట్టండి..**

ఉదయం 5 గంటలకు, 6 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలు పెట్టాల్సిన అవసరం లేదని సిఎం స్పష్టం చేశారు. ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలుపెట్టి...సాయంత్రం 6 లోగా పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. పింఛను పంపిణీ సక్రమంగా జరగాలన్నదే తన ఆలోచన అని....ఆ పేరుతో అనవసర నిబంధనలతో ఉద్యోగులను ఇబ్బందిపెట్టాల్సిన అవసరం లేదని సిఎం అన్నారు. అయితే ఇదే సమయంలో ఇంటి వద్దనే పింఛను అనే విధానం పక్కాగా అమలు కావాలని సిఎం సూచించారు.

ఇంటి వద్ద కాకుండా....పొలంలోనో, ఆసుపత్రిలోనో, ఇతర ప్రాంతంలోనో పింఛను పంపిణీ చేసినట్లు తేలితే...వాటికి గల కారణాలను విశ్లేషించాలన్నారు. ప్రజల నుంచి అభ్యంతరం లేనంత వరకు ఇలాంటి చోట్ల వెసులుబాటు కల్పించాలని సిఎం అన్నారు. అయితే పింఛను పంపిణీ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు...లబ్ధిదారులతో గౌరవంగా, సౌకర్యవంతంగా వ్యవహరించాలని సూచించారు.

## అవధానంలో ప్రోత్సహించింది చంద్రబాబే

- ఐటీ ఉన్న ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయం తెలియాలని చంద్రబాబు చెప్పారు
- ఆ ఆలోచనతోనే మాదాపూర్‌లో అవధాన సరస్వతీ పీఠానికి స్థలం ఇచ్చారు
- సీఎం చంద్రబాబు పాలన సుభిక్షంగా సాగుతుంది... అన్ని కార్యక్రమాలు విజయవంతం అవుతాయి : మాడుగుల నాగఫణి శర్మ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపు ఉన్న నేత లేరని ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు, మాడుగుల నాగఫణి శర్మ అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించ డంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకున్న చర్యలను ఆయన కొనియాడారు. చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్‌కు ఐటీ వచ్చిందని...ఆయన ముందు చూపు లక్షల మంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందని అన్నారు. రాళ్లు, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఊహించారని అన్నారు. ఐటీ కంపెనీలతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని చంద్రబాబు నాయుడు చెప్పారని అన్నారు. ఈ ప్రాంతం అంతా ఐటీ కంపెనీలతో, ఐటీ ఉద్యోగులతో నిండిపోతుంది...దేశ, విదేశాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వచ్చి పనిచేస్తారు.

అలాంటి ఈ ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయాలు వెల్లివిరియాలి. ప్రజలందరికీ మన కీర్తి, మన భాష, మన ఆచారాలు తెలియాలని చంద్రబాబు ఆనాడే మాకు అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటుకు స్థలం మంజూరు చేశారని నాగఫణి శర్మ అన్నారు. పెద్ద పెద్ద ఐటీ సంస్థల మధ్యలో మన తెలుగు సంస్కృతి ఉండాలని ఆయన చేసిన ఆలోచన వల్లనే నాడు అక్కడ అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు చేసినట్లు నాగఫణి శర్మ తెలిపారు. ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ....చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని...ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం అవుతుందని చెప్పారు. ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తాయని...ఆయన ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చుతాయని అన్నారు. అమరావతి రాజధాని పూర్తై ప్రపంచంలో మేటి నగరం అవుతుందని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తై ప్రజలకు మేలు జరుగుతుందని నాగఫణి శర్మ అన్నారు. ముఖ్యమంత్రిని ఈ మేరకు ఆయన ఆశీర్వదించారు. పద్మశ్రీ వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు...ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు.



## రాష్ట్రాభివృద్ధి జరగాలంటే...
# పెద్దల సభలో కూటమి అభ్యర్థులుండాలి

- శాసనసభకు రాని వైసీపీ నేతల వల్ల రాష్ట్రానికి నష్టం
- టీడీపీ హయాంలో 70 శాతం పూర్తయిన పోలవరాన్ని నాశనం చేశారు
- ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేశారు
- ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థులను గెలిపించాలి
- ఇటుక ఇటుక పేర్చి ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మిస్తున్నాం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అమరావతిభీమవరం: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించాలని పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ భీమవరంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ విజయానికి క్షేత్ర స్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... రాష్ట్రంలో పూర్తి స్థాయి అభివృద్ధి జరగాలన్నా... ఆంధ్రప్రదేశ్ కు పూర్వ వైభవం రావాలన్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించాలన్నారు. ఏడు నెలల క్రితం జరిగిన సాధారణ ఎన్నికల్లో ఎంత ఉత్సాహంగా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారో... అదే విధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై చర్చించే శాసన సభకు రాకుండా... వైసీపీ నేతల రాకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. స్థానిక నేతలందరూ ఈ ఎన్నికలను బాధ్యతగా తీసుకుని... సమన్వయంతో కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

**పోలవరాన్ని ఉద్దేశ పూర్వకంగానే ఆపేశారు :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందే ప్రతి అవకాశాన్ని జగన్మోహన్ రెడ్డి కాలరాశాడని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు.

2014 నుంచి 2019 వరకు ఐదేళ్ల టీడీపీ పాలనలో పోలవరం ప్రాజెక్ట్ 70 శాతం పూర్తి అయ్యిందన్నారు. తరువాత అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ఉద్దేశ పూర్వకంగానే పోలవరం నిర్మాణాన్ని జాప్యం చేసి వికృతానందం పొందారన్నారు. పోలవరం పూర్తయితే వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు లక్షలాది ఎకరాలకు సాగునీరు అందేదని వివరించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత కూడా వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. అన్ని వ్యవస్థలనూ జగన్ సర్వ నాశనం చేశాడని మండిపడ్డారు. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి తీవ్ర నష్టం చేసిన వైసీపీ నేతలు... ఇప్పుడు సామాజిక, మీడియా మాధ్యమాల సాక్షిగా తప్పుడు ప్రచారాలకు తెగబడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ ఏడు నెలల అభివృద్ధిపై జగన్మోహన్ రెడ్డి చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మవద్దని హితవు పలికారు. దీనిని తిప్పి కొట్టాలని పార్టీ నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని... కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి మరలా ఆంధ్రప్రదేశ్ ను పునర్నిమిస్తుందని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.

**పెన్షన్ల పెంపు నుంచి ఉచిత గ్యాస్ వరకు....**

ఏడు నెలల కాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వివరించారు. సంక్షేమ పెన్షన్ల పెంపుతో పాటు మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, అన్నార్తులకు అన్నాక్యాంటీన్లు ద్వారా నాణ్యమైన భోజనం, వందల కోట్ల రూపాయిలతో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లకు మరమత్తులు వంటివి ఎన్నో చేశామని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం... ఒక్కో హామీని నెరవేరుస్తున్నామని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన వెంటనే మెగా డిఎస్సీ నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయులను అందుబాటులోకి తీసుకు వచ్చి విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామన్నారు.

మహిళలకు ఉచిత బస్ పథకాన్నీ త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ చేసిన పాపాలకు ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా.. సంక్షేమ పాలనను కొనసాగిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరూ గమనించాలని మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ చేస్తున్నవిష ప్రచారాలను, అసత్యాలను కూటమి కుటుంబ సభ్యులతో పాటు ప్రజలూ తిప్పి కొట్టాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేయడం ద్వారా వైసీపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరూ గెలిచే విధంగా సమిష్టిగా కృషి చేయాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## నేడే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

- 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్
- ఓటు హక్కును వినియోగించుకోనున్న 1.56 కోట్ల మంది ఓటర్లు
- ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల సంఘం



న్యూఢిల్లీ: ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు నేడు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న పోలైన ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పీడబ్ల్యూడీ వర్గం నుంచి 79,430 మంది ఓటర్లు ఉన్నారు. ఇక 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల సంఖ్య 830 గా ఉంది. 85 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లు 1.09 లక్షల మంది ఉన్నారు. ఢిల్లీలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 1,261 గా ఉంది.

## శాసనమండలిలో
# ఆర్థిక కమిటీల నియామకం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ శాసనమండలిలో ఆర్థిక కమిటీలను నియమిస్తూ నోటిఫికేషన్ విడుదలైంది. మూడు ఆర్థిక కమిటీలకు చైర్మన్లను నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నోటిఫికేషన్ జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్లను అధికారికంగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ విడుదలైంది. ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్‌గా పులవర్తి రామాంజనేయులు, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్‌గా కూన రవికుమార్ ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్‌గా వేగుళ్ల జోగేశ్వరరావు నియామకానికి ఆమోదం తెలిపినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. 175 మంది శాసనసభ్యులకు 9 మందిని, 58 మంది శాసన మండలి సభ్యులలో ముగ్గురిని కమిటీల్లో నియమించారు.



## కులగణన రిపోర్టును తిరస్కరిస్తున్నాం

- బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్
- మార్చిలో కాంగ్రెస్ బీసీ వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ బస్సు యాత్ర నిర్వహిస్తాం : జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగల చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఓరడించి కుదరగొట్టి చివరికి బీసీలను నమ్మించి నట్టేట ఉంచిందని, బీసీ కులదలను పేరుతో ఓసి గులగరణ చేసి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మకద్రోహం తలపెట్టిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్ లో బేగంపేట లో ఉన్న హోటల్ టూరిజం ప్లాజాలో బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీసీల అత్యవసర విశ్వ సాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వందకు పైగా బీసీ కుల సంఘాలు, 26 పైగా బీసీ సంఘాల అధ్యక్షులు, బీసీ మేధావులు, విద్యార్థి యువజనలు, మహిళా సంఘాలతో పాటు వందలాదిమంది బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు ఈ సమావేశంలో పాల్గొన్న బీసీ నేతలంతా ముక్తకంఠంతో బీసీ కులదండపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సమగ్ర రిపోర్టును పూర్తిగా తిరస్కరి స్తున్నామని బీసీల పట్ల ప్రభుత్వం వివక్షత చూస్తూ తీవ్ర నిర్లక్ష్య వైఖరిని అవ లంబించి బీసీ జనాభాను తగ్గించినందుకు నిరసనగా సమావేశంలో ప్రభుత్వ ఇచ్చిన సమగ్ర కులగనున రిపోర్టును చించేసి చెత్తబుట్టలో పడేశారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ ఒకలాభరణం కృష్ణమోహన్రావు, బీసీ మేధావుల పురం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవిలు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ లు పాల్గొన్నారు. మొదటగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాటలకు ఆచరణకు ఎక్కడ పొంతనలేదని కులగలనా నిర్వాహణ పట్ల సమగ్ర రిపోర్ట్ రూపొందించడంలో చిత్తశుద్ధి లేకపోవడం మూలంగానే బీసీల జనాభా 21 లక్షలు తగ్గించి బీసీలను సమాధి చేయడం చాలా అన్యాయం అన్నారు, 51 శాతం ఉన్న బీసీలను 10 సంవత్సరాల తర్వాత కూడా పెంచాల్సింది.

పోయి 46% తగ్గించి బీసీలను నిట్ట నిలువునా ముంచిందన్నారు, పైగా బీసీలకు, ముస్లింలకు మధ్యన పేచి పెట్టడానికి ముస్లిం బీసీలు, ముస్లిం ఏతర బీసీలంటూ సర్వేలో పేర్కొనడం ఎలా చూడాలని ఆయన ప్రశ్నించారు. ముదిరాజ్ బీసీలు, గొల్ల కురుమ బీసీలు, విశ్వకర్మ బీసీలను కూడా ఎందుకు చెప్పలేదని ఆయన నిలదీశారు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీ కులాల లెక్కలను ప్రజల ముందు బహిరంగపరచాలని, గ్రామ పంచాయతీల వారీగా, బీసీల కులాల తప్పుడు లెక్కల పై ఈనెల ఆరవ తేదీన హైదరాబాదులో అన్ని బీసీ సంఘాలు, మేధావులు ఉద్యమకారులతో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని, ఫిబ్రవరి చివరి వారంలో లక్షలాదిమందితో బీసీల సమర శంఖారావం మహాసభ నిర్వహించి, మార్చి మొదటి వారంలో తెలంగాణ మొత్తం పర్యటించడానికి బస్సు యాత్ర చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... బీసీలుగా తెలంగాణ రాష్ట్రంలో జన్మించడమే పాపం అయిపోయిందని తమిళనాడులో లాగా బీసీలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించాలని ఒకవైపు ప్రభుత్వాన్ని అడుగుతుంటే ఇంకొక వైపు ప్రభుత్వం బీసీ కులాలను పేరుతో కట్టుకథలు చెబుతూ బీసీలను మోసం చేసిందని ఆయన అన్నారు టిఆర్ఎస్ పార్టీలో కాకుండా ఒక బీసీ బిడ్డగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నామని బీసీ కులాల లెక్కలు ఎందుకు తగ్గించారో తెలంగాణ రాష్ట్రంలో రచ్చబండల దగ్గర చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. బీసీలు నిరాశ పడకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వంతో క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై బీసీలు యుద్ధం ప్రకటించి బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్కు గుణపాఠం చెప్పడానికి పార్టీలకు జెండాల కచ్చితంగా బీసీ సమాజం ఒక్కటై గర్జించాలని వారు పిలుపునిచ్చారుఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్ ప్రొఫెసర్ నరేందర్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకల శ్యాం కురుమ, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ దుర్గయ్య, వివిధ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు శంకర్ రజక ఐలి వెంకన్న వెలికట్ట విజయకుమార్, గౌడుగు మహేష్ యాదవ్, రావులకోల్ నరేష్ ప్రజాపతి, కవుల జగన్నాథం బూరమల్సూర్, తారకేశ్వరి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో దెబ్బతిన్న సోలార్ ప్యానెళ్లు



ప.గోదావరి జిల్లా: గొల్లవానితిప్పలో సోలార్ ప్లాంట్ ను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్–5 కోట్ల వ్యయంతో 2015లో కాలువపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసిన టీడీపీ ప్రభుత్వం–వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో దెబ్బతిన్న సోలార్ ప్యానెళ్లు, ఆగిన విద్యుత్ ఉత్పత్తి–సోలార్ ప్యానెళ్ల మరమత్తులు చేయాలని నెడ్ క్యాప్ అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం–సోలార్ విద్యుత్ ఉత్పత్తికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రి–కోట్లాది రూపాయల ప్రజధనాన్ని వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసింది–సోలార్ ప్లాంట్ల నిర్వహణను జగన్ ప్రభుత్వం గాలికొదిలేసింది–జగన్ హయాంలో ఒక్క మెగావాట్ విద్యుత్ ను పుట్టించింది లేదు–దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రభుత్వానికి ఆదాయ మార్గాలపై దృష్టి సారించలేదు–మంత్రి గొట్టిపాటి రవి కుమార్.

## బీసీల వాస్తవ గణాంకాలను విడుదల ఏదీ?

- తప్పుల తడకగా కుల గణన నివేదిక.
- ఓసి,ఎస్‌సి,ఎస్‌టి, ముస్లిం మైనార్టీల జనాభా పెరిగి బీసీల జనాభా తగ్గడం ఏమిటి
- బీసీలను రాజకీయంగా అణగదొక్కడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర
- వాస్తవ గణాంకాలను వెల్లడించి ప్రభుత్వం నిజాయితీ చాటుకోవాలి
- లేకపోతే బీసీల తిరుగుబాటు తప్పదు
- తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ ఆగ్రహం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన నివేదిక తప్పుల తడకగా ఉందని, బీసీలను రాజకీయంగా అణగదొక్కే కుట్రలో భాగమే కాకుండా ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కాపాడుకునేందుకే అగ్రవర్ణాల జనాభాను పెంచి చూపారని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్ ఆగ్రహించారు. మంగళవారం బషీర్ బాగ్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 3 కోట్ల 70 లక్షలు ఉండగా, ఇందులో బీసీ జనాభా కోటి 84 లక్షలు గా చూపించారని అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన నివేదికలో బిసి జనాభా కోటి 64 లక్షలు గా తగ్గించి చూపారని వెల్లడించారు. ఈ పదేళ్లలో బీసీల జనాభా పెరగాల్సి ఉండగా తగ్గించి చూపటం, అగ్రవర్ణాల రాజకీయ కుట్రలో భాగమేనని విమర్శించారు. 2011 లో ఓసీల జనాభా 10 శాతం లోపే ఉండగా ప్రస్తుతం15.79 శాతం పెరిగినట్లు చూపించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఓసీలు పెరగటం బీసీలు తగ్గడం ఏమిటి? దీనిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సర్వే ఫలితాలను పూర్తిగా సమీక్షించి నిజమైన గణాంకాలను వెల్లడించాలిని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి కోరారు. విద్యా , ఉద్యోగ రంగాలలో 52 శాతానికి పెంచాలని అన్నారు. జనాభా తగ్గిందని బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని స్తంభింప చేయడమే కాకుండా బీసీల తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు.




## పార్టీకి అండగా నిలిచిన వారికే మున్సిపల్ పదవులు

- రసవత్తరంగా ముగిసిన మున్సిపోల్స్
- నందిగామ మున్సిపల్ చైర్మన్‌గా మండవ కృష్ణకుమారి
- తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ముని కృష్ణ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీలో మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. గత ఎన్నికల సమయంలో కార్పొరేటర్లు, కౌన్సలర్లను బెదిరించి, ప్రలోభాలకు గురి చేసి పదవులను పొందిన వైసీపీ ఈ సారి ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదు. కష్టపకాలంలో పార్టీకి అండగా నిలిచిన నేతలకు పదవులు ఇప్పించాలనే పట్టుదలతో టీడీపీ అధిష్టానం పని చేసింది. కొన్ని పట్టణాలకు ముఖ్య నాయకులు తరలివెళ్లి ఎన్నికలో టీడీపీకి విజయం చేకూర్చరారు. ముఖ్యంగా హిందూపురం, తిరుపతి, నందిగామ మున్సిపాల్టీల్లో పార్టీకి పని చేసిన నేతలకు పదవులు ఇప్పించడంలో కూటమి నేతలు గట్టిగా పని చేశారు. రాష్ట్రంలోని పలు పట్టణ స్థానిక సంస్థల్లో ఖాళీ అయిన 12 పోస్టులకు సోమవారం ఎన్నికలు నిర్వహించగా.. ఏడు స్థానాల్ని అధికార కూటమి కైవసం చేసుకుంది. కోరం లేకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో ఐదు చోట్ల ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. గత ఎన్నికల్లో వైకాపా తరపున గెలిచి ప్రస్తుతం కూటమి పార్టీల్లోకి వలస వచ్చినవారు, వివిధ కారణాలతో మద్దతిచ్చిన సభ్యుల అండతో.. శ్రీసత్యసాయి జిల్లాలోని హిందూపురం మున్సిపాలిటీ ఛైర్పర్సన్, నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, ఏలూరు నగరపాలక సంస్థలో రెండు డిప్యూటీ మేయర్లు, ఏలూరు జిల్లా నూజివీడు మున్సిపాలిటీ వైస్ చైర్మన్, నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో రెండు వైస్ఛైర్పర్సన్ పదవుల్ని కూటమి సొంతం చేసుకుంది. వైకాపా హయాంలో బెదిరించి, భయపెట్టి, ప్రలోభాలకు గురి చేసి ఈ స్థానాలన్నింటినీ ఆ పార్టీ గెలుచుకుంది.

గత కొద్ది రోజులుగా ఎంతో ఉత్కంఠత నెలకొన్న నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ కు జరిగిన ఎన్నికల్లో కూటమి బలపరిచిన మున్సిపల్ పదో వార్డు కౌన్సిలర్ మండవ కృష్ణకుమారి ఎన్నికయ్యారు.మండవ కృష్ణకుమారి పేరుతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇచ్చిన బీఫాంను ఎన్నికల అధికారికి తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు సమర్పించారు. ఎన్నికల అధికారి నిర్దేశించిన సమయానికి 11గంటలకల్లా మున్సిపల్ సభ్యులు 18మంది హాజరయ్యారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూడా హాజరయ్యారు. నందిగామ పురపాలక సంఘంలో మొత్తం 20మంది సభ్యులు ఉండగా, ఇరువురు మృతి చెందడంతో రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో సహా మొత్తం 19మంది చైర్మన్ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఎన్నికల ప్రత్యేక అధికారి ఆర్డీవో బాలకృష్ణ చేతులెత్తే పద్ధతి ద్వారా చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. కూటమి బలపరిచిన అభ్యర్థిని మండవ కృష్ణకుమారికి మద్దతుగా 14మంది కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియో మెంబర్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూడా మద్దతు పలకగా మొత్తం 15మంది మద్దతు పలకడంతో నందిగామ మున్సిపల్ చైర్మన్ గా మండవ కృష్ణకుమారి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో కే బాలకృష్ణ ప్రకటించారు. వైసీపీ బలపరిచిన అభ్యర్థికి ముగ్గురు సభ్యులు మద్దతు పలికారు. ఒక సభ్యురాలు తటస్థంగా ఉన్నారు. దీంతో మండవ కృష్ణకుమారిని అధికారికంగా చైర్మన్ గా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ ప్రకటించారు. చైర్మన్ అభ్యర్థి విషయంలో స్థానిక శాసనసభ్యురాలు సౌమ్య ఒకరికి మద్దతు పలకగా, ఎంపీ కేశినేని శివనాథ్ వేరొకరికి మద్దతు పలకటం వల్ల కూటమి చైర్మన్ విషయంలో సందిగ్ధత నెలకొన్నట్లు బలంగా వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలో మంత్రి నారాయణ విషయాన్ని చక్కదిద్ది సందిగ్ధతకు తరలించినట్లు తెలుస్తోంది. ఎంపీ, ఎమ్మెల్యే బలపరిచిన ఇరువురు అభ్యర్థులు కాకుండా తటస్థంగా మధ్యేమార్గంగా వేరొక అభ్యర్థిని నిలబెట్టాలని మంత్రి నారాయణ సూచించడంతో అనూహ్యంగా తెరపైకి మండవ కృష్ణకుమారి పేరు కూటమి అభ్యర్థిగా తెరపైకి వచ్చింది. అధిష్టానం కృష్ణ కుమారికి బీఫామ్ ఇవ్వటంతో చైర్మన్ ఎంపిక విషయంపై సందిగ్ధత తొలగి ఎన్నిక సజావుగా జరిగింది. దీంతో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య నిర్ణయానికి అన్ని విధాలా కూటమి మున్సిపల్ కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికలో ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఆ పదవిని టీడీపీ కైవసం చేసుకుంది. ఈ మేరకు టీడీపీ అభ్యర్థి ముని కృష్ణకు మద్దతుగా 26 ఓట్లు రాగా, ప్రతిపక్ష వైసీపీ అభ్యర్థి లడ్డు భాస్కర్ కు 21 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో తీవ్ర ఉత్కంఠ వాతావరణంలో ముని కృష్ణను ఎన్నికల అధికారి డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైనట్లుగా అఫీషియల్‌గా ప్రకటించారు. అయితే, ఇరువర్గాలు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవి కోసం చివరి వరకు హెూరాహెూరీగా తలపడ్డాయి. రెండు పార్టీలూ పోటాపోటీగా క్యాంప్‌లు ఏర్పాటు చేశాయి. అయితే చివరి నిమిషంలో వైసీపీ కార్పొరేటర్లు టీడీపీకి మద్దతు తెలపడంతో కూటమి అభ్యర్థి గెలిచినట్లయింది.

# అగ్ర రాజ్యానికి చుక్కలు చూపిస్తున్న డీప్ సీక్

## టెక్ ఇండస్ట్రీలో ఓ హాట్ టాపిక్
## అతి తక్కువ ఖర్చుతో తయారైన ఏఐ మోడల్
## దిగ్గజ సంస్థలకు పోటీగా నిలదొక్కుకుంటున్న తీరు




**కొన్ని సంవత్సరాల క్రితం వరకు చైనీస్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా పట్టు సాధించడం ప్రారంభించింది. కానీ అనతికాలంలోనే ప్రపంచం మారిపోయింది. నేడు భారతదేశం వంటి అధిక జనాభా ఉన్న దేశంలో చైనీస్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌లు 80 శాతానికి పైగా వాటాను కలిగి ఉన్నాయి. ల్యాప్‌టాప్‌ల నుంచి ఇళ్లకు ఉపయోగించే తాళాల వరకు చైనా నుంచి వస్తున్నాయి. ఇప్పుడు డీప్‌సీక్ ఏఐ మాడ్యూల్‌ను రూపొందించడం ద్వారా చైనా అమెరికా స్టాక్ మార్కెట్‌లో విధ్వంసం సృష్టించింది. ఒక్కస్ట్రోక్‌లో ప్రపంచంలోని టాప్ 500 మంది బిలియనీర్లలో రూ.9 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రంగంలో సంచలనంగా మారిన చైనా ఏఐ చాట్‌బాట్ డీప్‌సీక్.. ఇప్పుడు టెక్ ఇండస్ట్రీలో ఓ హాట్ టాపిక్. చాట్ జీపీటీ, గూగుల్ జెమినై, మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ సంస్థలకు పోటీగా.. అతి తక్కువ ఖర్చుతో తయారైన ఈ ఏఐ మోడల్ ఇప్పుడో సంచలనం. కానీ.. ఇప్పుడదే చాట్ బాట్ ఇండియా విషయంలో కాంట్రవర్సీగా మారుతోంది. భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాలపై అడిగిన ప్రశ్నలకు.. డీప్ సీక్ ఇచ్చిన సమాధానాలు ఇప్పుడు కొత్త చర్చకు దారితీశాయి. చాట్ జీపీటీ.. ఏఐ వరల్డ్‌లో అదో సంచలనం. ఆ తర్వాత చాలా ఏఐ చాటా బాట్స్ వచ్చాయ్. కానీ.. ఇప్పుడు చాట్ జీపీటీనే తలదన్నేలా వచ్చింది డీప్ సీక్. ఈ చైనా ఏఐ మోడల్ దెబ్బకి.. అమెరికా టెక్ సంస్థలన్నీ వణికిపోతున్నాయి. ఇప్పుడున్న చాట్ జీపీటీ, గూగుల్ జెమినై, క్లాడ్‌ఏఐతో పోలిస్తే.. ఈ చైనీస్ టూల్ మరింత సమర్థవంతంగా పనిచేస్తోందనే మాట వినిపిస్తోంది. పైగా.. వాటి కంటే కొన్ని వందల కోట్ల తక్కువ ఖర్చుతో తయారైంది. ఇదే.. ఇప్పుడు సిలికాన్ వ్యాలీలోని టెక్ దిగ్గజాలకు టెన్షన్ పుట్టిస్తోంది. ఏఐ రంగంలో అమెరికా ఆధిపత్యానికి చైనా గండికొట్టడం ఖాయమనే వాదన కూడా వినిపిస్తోంది. ఇప్పటికే.. అమెరికాలో యాపిల్ స్టోర్ నుంచి అత్యధికంగా డౌన్‌లోడ్ అయిన ఫ్రీ యాప్‌గా డీప్‌సీక్ రికార్డ్ సృష్టించింది. అలాంటి ఏఐ టూల్.. ఇండియా విషయంలో మాత్రం వివాదాస్పదంగా మారింది.

**పారదర్శకతపై విమర్శలు :** చైనా మేడ్ చాట్ బాట్ డీప్‌సీక్ పారదర్శకతపై ఇప్పుడు విమర్శలు వెల్లువెత్తుతున్నాయ్. ఇటీవల.. మన అరుణాచల్ ప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాల గురించి అడిగిన ప్రశ్నకు.. తిక్క సమాధానాలిస్తోంది. భారతదేశానికి చెందిన ఈశాన్య రాష్ట్రాలు గురించి అడిగితే.. ఆ రాష్ట్రాలు చైనాలో అంతర్భాగంగా గుర్తించాల్సిన అవసరముంది అని ఆన్సర్ ఇస్తోంది. ఇదే ప్రశ్న చాట్ జీపీటీని అడిగితే సరైన సమాధానం ఇస్తోంది. ఇక.. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లోని రాష్ట్రమా? అనే ప్రశ్నకు.. డీప్ సీక్ ఎలాంటి ఆన్సర్ ఇవ్వడం లేదు. ఇది ప్రస్తుతం.. నా పరిధిలో లేని అంశం, వేరే ఏదైనా మాట్లాడదామంటూ దాటవేస్తోంది. ఈశాన్య రాష్ట్రాల పేర్లు చెప్పని అడిగినా.. అదే సమాధానం ఇస్తోంది.

**ఏఐ రేసులో ఎవరు ముందంజలో ఉన్నారు? :** ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టాక.. వైట్ హౌజ్ నుంచి వచ్చిన లేటెస్ట్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఏంటి? ఇలా.. ఎన్నో ప్రశ్నలకు.. రెప్పపాటు వ్యవధిలో టకటకా ఆన్సర్స్ ఇచ్చేస్తోంది డీప్ సీక్. కానీ.. చైనా అంతర్గత విషయాల గురించి మాత్రం సారీ అంటోంది. సమాధానం చెప్పకుండా దాటేస్తోంది. మరీ.. ముఖ్యంగా చైనా విధానాలు, వివాదాలు, సంఘర్షణలని అస్సలు ప్రస్తావించడం లేదు. చైనా విధానాలకు తగ్గట్లుగానే సమాధానాలు ఇస్తోంది. ముఖ్యంగా.. చైనా వ్యతిరేక అంశాల్ని అస్సలు చెప్పడం లేదు డీప్‌సీక్ చాట్‌బాట్.

**చాట్ జీపీటీనే తలదన్నేలా డీప్ సీక్. :** చాట్ జీపీటీ.. ఏఐ వరల్డ్‌లో అదో సంచలనం. ఆ తర్వాత చాలా ఏఐ చాటా బాట్స్ వచ్చాయ్. కానీ.. ఇప్పుడు చాట్ జీపీటీనే తలదన్నేలా వచ్చింది డీప్ సీక్. ఈ చైనా ఏఐ మోడల్ దెబ్బకి.. అమెరికా టెక్ సంస్థలన్నీ వణికిపోతున్నాయి. ఇప్పుడున్న చాట్ జీపీటీ, గూగుల్ జెమినై, క్లాడ్‌ఏఐతో పోలిస్తే.. ఈ చైనీస్ టూల్ మరింత సమర్థవంతంగా పనిచేస్తోందనే మాట వినిపిస్తోంది. పైగా.. వాటి కంటే కొన్ని వందల కోట్ల తక్కువ ఖర్చుతో తయారైంది. ఇదే.. ఇప్పుడు సిలికాన్ వ్యాలీలోని టెక్ దిగ్గజాలకు టెన్షన్ పుట్టిస్తోంది. ఏఐ రంగంలో అమెరికా ఆధిపత్యానికి చైనా గండికొట్టడం ఖాయమనే వాదన కూడా వినిపిస్తోంది. ఇప్పటికే.. అమెరికాలో యాపిల్ స్టోర్ నుంచి అత్యధికంగా డౌన్‌లోడ్ అయిన ఫ్రీ యాప్‌గా డీప్‌సీక్ రికార్డ్ సృష్టించింది. అలాంటి ఏఐ టూల్.. ఇండియా విషయంలో మాత్రం వివాదాస్పదంగా మారింది.




**డీప్‌సీక్ ఎలా పనిచేస్తుంది..** దీని కార్యకలాపాలు 2023లోనే ప్రారంభమయ్యాయి. కానీ దీని ఏఐ చాట్‌బాట్ ఆర్1ను ఈ నెల 10న విడుదల చేశారు. లియాంగ్ వెన్‌ఫెంగ్ అనే వ్యక్తి డీప్‌సీక్‌ను ప్రారంభించారు. ఇది చాట్‌జీపీటీ, ఇతర చాట్‌బోట్ తరహాలో కాకుండా పూర్తి ఉచితంగా ఉపయోగించవచ్చు. పనితీరు ఇతర చాట్‌బోట్‌ల మాదిరిగానే ఉంటుంది. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ల ద్వారా దీన్ని యాక్సెస్ చేయవచ్చు.

**ఎందుకంత ప్రత్యేకం? :** చాట్‌జీపీటీ, గూగుల్ జెమినీ చాట్‌బాట్‌తో పోలిస్తే ప్రతీఒక్కరూ డీప్‌సీక్‌కు ఆకర్షితులు కావడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి. ఒకటి దీని తయారీకి ఖర్చయిన సొమ్ము మిగతా చాట్‌బాట్‌లపై చేసిన వ్యయంలో 50 రెట్లు తక్కువగా ఉన్నట్టు చెప్తున్నారు. డీప్‌సీక్ మోడల్‌కు శిక్షణ ఇచ్చేందుకు తక్కువ సామర్థ్యం కలిగిన ఎన్విడియా హెచ్ 800 చిప్‌లను వాడారు. దీంతో యాప్ తయారీ, సేవల వ్యయం భారీగా తగ్గిపోయింది. మిగతా చాట్‌బాట్‌లు యూజర్ల నుంచి సబ్‌స్క్రిప్షన్ల పేరిట కొంత రుసుమును వసూలు చేస్తుండగా 'డీప్‌సీక్' యాప్ ఫ్రీగా అందుబాటులోకి వచ్చింది. యాపిల్ యాప్ స్టోర్ నుంచి అతి తక్కువ కాలంలో అత్యధిక డౌన్‌లోడ్‌లు సాధించిన యాప్‌గా 'డీప్‌సీక్' నిలిచింది. చైనాకు చెందిన ఐటీ ఇంజినీర్ లియాంగ్ వెన్‌ఫెంగ్ 'డీప్‌సీక్' సంస్థకు వ్యవస్థాపకుడిగా ఉన్నారు.

**ప్రముఖుల ప్రశంసలు :** డీప్‌సీక్‌పై పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. 'డీప్‌సీక్ ఆవిష్కరించిన ఆర్1 మోడల్ ఆకట్టుకొంటున్నది. తక్కువ ధరకు ఈ సేవలు ఇవ్వడం విశేషం. త్వరలోనే మేమూ మెరుగైన మోడల్ తీసుకొస్తాం' అని ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ అన్నారు. 'డీప్‌సీక్' ఓ మేల్కొలుపు అంటూ అమెరికన్ టెక్ కంపెనీలను ట్రంప్ సున్నితంగా హెచ్చరించారు. 'డీప్‌సీక్' పనితీరును ఎన్‌వీడియా సంస్థ కూడా ప్రశంసించింది.

**పరిమితులూ ఉన్నాయ్ :** 'డీప్‌సీక్' చాట్‌బాట్‌లో చైనాకు వ్యతిరేకమైన విషయాలను అడిగితే సమాధానం రావట్లేదని నెటిజన్లు అంటున్నారు. 'అరుణాచల్ భారత్‌లోని ఓ రాష్ట్రం' అని టైప్ చేస్తే.. 'ఇది నా పరిధి దాటిన అంశం. మరేదైనా చర్చిద్దాం' అంటూ డీప్‌సీక్ సమాధానమిచ్చినట్టు ఓ యూజర్ అన్నారు. 1989 జూన్ 4న చైనాలోని తియాన్మెన్ స్కేర్‌లో జరిగిన ఊచకోతపై ప్రశ్నించగా.. 'ఐయామ్ సారీ.. సమాధానం ఇవ్వ లేను' అని వచ్చినట్టు మరో నెటిజన్ పేర్కొన్నారు.

## ఏమిటీ 'డీప్‌సీక్ ఆర్1'?

డీప్‌సీక్ చైనాలో ఏర్పాటైన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) కంపెనీ. డీప్‌సీక్ ఆర్1 అనేది చాట్‌జీపీటీ లాంటి ఏఐ ఆధారిత చాట్‌బాట్ టెక్నాలజీ. వినియోగదారులు అడిగే ప్రశ్నలకు కచ్చితమైన సమాధానాలు ఇచ్చేందుకు సహాయపడుతుంది. చాట్‌జీపీటీ లాగే ఆర్1 మోడల్‌పై ఇది పనిచేస్తుంది. అంటే 670 బిలియన్ పారామీటర్లు కలిగి ఉన్న అతిపెద్ద లాంగ్వేజ్, డాటాను ఇది నిక్షిప్తం చేసుకొని సేవలు అందిస్తుందన్న మాట. ఏ ప్రశ్న అడిగినప్పటికీ సమాధానమివ్వగల సామర్థ్యం దీని సొంతం. అతి తక్కువ ఖర్చుతో రూపొందిన ఈ ఏఐ మోడల్ ఇప్పుడు ఆ ఇండస్ట్రీనే ఆలోచనలో పడేసింది.




## తప్పుడు సమాధానాల డీప్ సీక్



ప్రస్తుతం.. ఈ స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయ్. ఇవి మాత్రమే కాదు.. దలైలామా గురించి చెప్పమని అడిగినా.. అడ్డగోలు ఆన్సర్స్ ఇస్తోంది. దలైలామా చైనాను విడగొట్టేందుకు ప్రయత్నించారని తప్పుడు సమాధానం ఇచ్చింది డీప్ సీక్. కొన్ని శతాబ్దాల కిందటి నుంచే.. టిబెట్ చైనాలో అంతర్భాగమని చెబుతోంది. యూఎస్-చైనా రిలేషన్స్ గురించి అడిగితే.. రెండు దేశాల మధ్య సంక్లిష్టమైన ద్వైపాక్షిక సంబంధాలున్నాయని సమాధానమిస్తోంది. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు ఎవరని అడిగితే కూడా.. డీప్ సీక్ చెప్పలేకపోతోంది. ఇంకా తనని అప్ డేట్ చేయలేదని ఆన్సర్ ఇస్తోంది. ఇలా.. కొన్ని కొన్ని కీలకమైన ప్రశ్నల్ని దాటేస్తోంది. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్.. తమ భూభాగమని ఇప్పటికే కొన్నిసార్లు చైనా క్లెయిమ్ చేసింది. అది.. సౌత్ టిబెట్‌లో అంతర్భాగమని డ్రాగన్ కంట్రీ వాదిస్తోంది. ఇప్పుడు.. అదే అరుణాచల్ గురించి వేసిన ప్రశ్నకు చైనీస్ చాట్‌బాట్ డీప్‌సీక్ నిరాకరించింది. దీనికి సంబంధించిన పోస్టులు.. సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయ్. అయితే.. వరల్డ్ వైడ్‌గా ఉన్న డీప్ సీక్ యూజర్లు ఏ ప్రశ్న అడిగానా ఈ చాట్ బాట్ వెంటనే సమాధానం ఇచ్చేస్తోంది.




**ఎన్విడియాకు రూ. 51 లక్షల కోట్ల నష్టం..** చైనాకు చెందిన ఈ డీప్‌సీక్ కంపెనీ ఇప్పటివరకు ఏఐ విభాగంలో ఆధిపత్యం చెలాయిస్తున్న అమెరికా కంపెనీల భవిష్యత్తును దెబ్బతీసింది. వేలాది కోట్ల ఖర్చుతో ఆయా కంపెనీలు ఏఐలో పెట్టుబడులు విరుద్ధంగా డీప్‌సీక్ అతి తక్కువ ఖర్చుతో అందుబాటులోకి రావడంతో ప్రపంచవ్యాప్తంగా చిప్ తయారీ కంపెనీలతో సహా టెక్ కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపింది. అమెరికాలోని టెక్ కంపెనీల షేర్లు భారీగా కుదేలవడమే కాకుండా, అమెరికా స్టాక్ మార్కెట్ నాస్డాక్ 3 శాతానికి పైగా క్షీణించింది. ముఖ్యంగా ఏఐ విభాగంలో శక్తివంతమైన చిప్‌లను తయారు చేసే అమెరికా కంపెనీ ఎన్విడియా మార్కెట్ విలువ ఏకంగా 600 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయింది. ఈ మొత్తం మన కరెన్సీలో రూ. 51.92 లక్షల కోట్లు కావడం గమనార్హం. అమెరికా చరిత్రలో ఒక కంపెనీ ఒక్కరోజులోనే ఈ స్థాయి నష్టాన్ని చూడటం ఇదే మొదటిసారి.

బి.వి.రమణ, 94407 40015

# అభిషేక్ శర్మ సక్సెస్ సీక్రెట్

అభిషేక్ శర్మ .. ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఈ పేరు మార్మోగుతోంది. ఈ యువ బ్యాటర్ ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టీ20లో సంచలన ఇన్నింగ్స్ ఆడటమే ఇందుక్కారణం. 37 బంతుల్లోనే సెంచరీ సాధించిన ఈ కుర్రాడు ఏకంగా 13 సిక్సర్లు బాదేశాడు. ఓవైపు విధ్వంసం సృష్టిస్తూనే.. మరోవైపు వికెట్‌కు విలువనిస్తూ, 18వ ఓవర్ వరకు క్రీజులో నిలిచి జట్టుకు భారీ స్కోరు సాధించిపెట్టాడు. ఈ యువ ఆటగాడి విజయం వెనక అతడి మెంటార్, భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ (%బజుతీయి వాఅఅస్త్రష్ట%)ది కీలకపాత్ర. ఇంగ్లాండ్‌తో సిరీస్ ప్రారంభానికి ముందు కూడా అభిషేక్‌తో యువీ మాట్లాడాడు. ఐదు రోజులపాటు అతడితోనే ఉండి శిక్షణ ఇచ్చాడు. ఈ విషయాన్ని అభిషేక్ తండ్రి రాజ్‌కుమార్ శర్మ వెల్లడించారు."యువరాజ్ ఇంగ్లాండ్ సిరీస్‌కి ముందు అభిషేక్‌తో మాట్లాడాడు. అభిషేక్‌కు ఐదు రోజుల ఖాళీ సమయం దొరకడంతో అమృత్‌సర్ చేరుకున్నాడు. అదే రోజు యువరాజ్ అతనికి ఫోన్ చేసి గురుగ్రామ్‌కు రమ్మని చెప్పాడు. యువరాజ్ ఐదు రోజులపాటు అభిషేక్‌తోనే ఉండి శిక్షణ ఇచ్చాడు. అతణ్ని మానసికంగా సిద్ధం చేసి ఆలోచనా విధానాన్ని మార్చాడు. సుదీర్ఘ ఇన్నింగ్స్ ఎలా ఆడాలి, ఇన్నింగ్స్‌ను ఎలా నిర్మించాలో యువరాజ్‌ని అభిషేక్ అడిగి తెలుసుకున్నాడు. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లో శిక్షణ పొందాడు. యువీ బృందం మొత్తం అభిషేక్‌పై దృష్టిసారించింది. కొందరు జిమ్, మరికొందరు రన్నింగ్ ఇతర కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. భారత మాజీ బ్యాటర్ శిఖర్ ధావన్ కూడా అభిషేక్‌తో ఐదారు రోజులు ఉండి మెలకువలు నేర్పించాడు. తన అనుభవాలను అతడితో పంచుకున్నాడు. భారత పరిస్థితుల్లో ఆడుతున్నప్పుడు బ్యాటింగ్ ఏ విధంగా ఉండాలో చెప్పాడు. అభిషేక్ చాలా అదృష్టవంతుడు. వివిధ సందర్భాల్లో రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్, బ్రియాన్ లారా వంటి దిగ్గజ క్రికెటర్ల వద్ద శిక్షణ పొందాడు.



# టీమిండియా మ్యాచ్‌ల టికెట్ల అమ్మకాలు ప్రారంభం..



భారత్, ఇంగ్లాండ్ మధ్య టీ20 సిరీస్ ముగిసింది, ఇప్పుడు వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్ ఫిబ్రవరి 6న ప్రారంభమవుతుంది. ఆ తర్వాత, ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమవుతుంది. భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ కోసం లక్షలాది మంది అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రెండు జట్ల మధ్య జరిగే హై-వోల్టేజ్ పోరుకు టిక్కెట్లు ఇప్పుడు అమ్మకానికి వచ్చాయి. ఈ మ్యాచ్ మాత్రమే కాదు, దుబాయ్‌లో జరగనున్న అన్ని టీమ్ ఇండియా మ్యాచ్‌ల టిక్కెట్ల విక్రయాలు కూడా ప్రారంభమయ్యాయి.

టీమ్ ఇండియా గ్రూప్ దశలో తన మూడు మ్యాచ్‌లను దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఆడుతుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తన తొలి మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత, ఫిబ్రవరి 23న భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది, ఆ తర్వాత మార్చి 2న న్యూజిలాండ్‌తో తమ చివరి లీగ్ మ్యాచ్ ఆడుతుంది. టీం ఇండియా సెమీఫైనల్స్ కు చేరుకుని, ఆ తర్వాత ఫైనల్ కు చేరుకుంటే, ఈ మ్యాచ్ లు కూడా దుబాయ్ లోనే జరుగుతాయి. ఈ క్రమంలోనే ఐసీసీ టీమ్ ఇండియా గ్రూప్ మ్యాచ్‌లకు టిక్కెట్ల అమ్మకాన్ని ప్రారంభించింది.

దుబాయ్‌లో జరిగే అన్ని మ్యాచ్‌లకు టికెట్ ధరలు 125 ఏఈడి నుండి ప్రారంభమవుతాయి. ఏఈడీ అంటే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దిర్హామ్. అంటే భారతీయ కరెన్సీలో సుమారు రూ. 2900. టిక్కెట్లను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయచ్చు. లేదా నేరుగా దుబాయ్ స్టేడియంలోని 'టికెట్ కలెక్షన్ సెంటర్' నుంచి కొనుగోలు చేయవచ్చు. ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేయడానికి ఈ లింక్‌పై క్లిక్ చేయండి. ఆపై మీరు మీకు నచ్చిన ధరకు టిక్కెట్లను కొనుగోలు చేయవచ్చు.ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుండి లాహోర్‌లో ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్‌లో 8 జట్లు పాల్గొంటున్నాయి, భారతదేశం తప్ప మిగిలిన 6 జట్లు పాకిస్తాన్‌లో మ్యాచ్‌లు ఆడతాయి. లాహోర్‌తో పాటు, కరాచీ, రావల్పిండి స్టేడియాల్లో మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో గ్రూప్ దశ మ్యాచ్‌ల తర్వాత రెండు సెమీ-ఫైనల్స్ ఉంటాయి, ఆ తర్వాత మార్చి 9న ఫైనల్ జరుగుతుంది. భారత్, పాకిస్తాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ ఒక గ్రూప్‌లో ఉండగా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ మరో గ్రూప్‌లో ఉన్నాయి.

# లక్కీ ఛాన్స్ కొట్టేసిన లక్నో!

## ఫ్రాంచైజీలో భారీగా పెట్టుబడి

లక్నో సూపర్ జెయింట్స్ యజమానులు ఆర్పిజిఎల్ గ్రూప్, మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టులో 49% వాటా కొనుగోలు చేసేందుకు రూ. 1251 కోట్ల భారీ పెట్టుబడి పెట్టారు. ఇది లాంక్షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్కు ఆర్థికంగా సహాయపడటమే కాకుండా, భారత క్రికెట్ మార్కెట్తో ఇంగ్లాండ్ సంబంధాలను బలోపేతం చేస్తుంది. ఆర్పిజిఎల్ గ్రూప్ ఐపీఎల్, ఎస్ ఏ 20, ఇప్పుడు ది హండ్రెడ్ లీగ్లలో విస్తరిస్తూ, గ్లోబల్ క్రికెట్ మార్కెట్లో తమ ప్రభావాన్ని పెంచుకుంటోంది. ముంబై ఇండియన్స్ యజమానులు, సన్రైజర్స్ హైదరాబాద్ యజమానులు కూడా ఇంగ్లీష్ క్రికెట్ లీగ్లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తు న్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్ యజమానులు ఆర్పిజిఎల్ గ్రూప్, బ్రిటన్లో ప్రాచుర్యం పొందిన "ది హండ్రెడ్" టోర్నమెంట్లో కీలక భాగస్వాములుగా మారారు. మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టులో 49% వాటాను పొందేందుకు వారు సుమారు రూ. 1251 కోట్ల (116 మిలియన్ పౌండ్లు) భారీ పెట్టుబడి పెట్టారు.

మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టును నడిపే లాంక్షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్, తమ వాటాను విక్రయించడానికి ఐపీఎల్ యజమానులతో భాగస్వామ్యం కుదుర్చుకోవాలని భావించింది. ఈ రేసులో ఆర్పిజిఎల్ గ్రూప్ అత్యధిక బిడ్ పెట్టి విజయం సాధించింది. దీంతో, వారు ఒప్పంద నిబంధనలను ఖరారు చేసేందుకు ఎనిమిది వారాల ప్రత్యేక కాలానికి ప్రవేశించారు. ఈ భాగస్వామ్యంతో లాంక్షైర్ తమ బ్యాంక్ రుణంలో గణనీయమైన భాగాన్ని చెల్లించుకోవచ్చు అని తెలుస్తోంది.

"మేం చాలా కాలంగా ఐపీఎల్ నుండి మంచి భాగస్వామిని కోరుకున్నాం. ఆర్పిజిఎల్ గ్రూప్ మాకు తగ్గ బిడ్డర్. ఈ ఒప్పందంతో మేము మాంచెస్టర్, విస్తృత వాయువ్య ప్రాంత ప్రజలకు ఒక ప్రత్యేక క్రికెట్ జట్టును అందించగలుగుతామనే నమ్మకం ఉంది" అని లాంక్షైర్ క్లబ్ వెల్లడించింది.

ఆర్పిజిఎల్ గ్రూప్ ముందుగా "లండన్ స్పిరిట్" ఫ్రాంచైజీలో వాటా కొనుగోలు చేయడానికి ప్రయత్నించింది. అయితే, ఆ బిడ్డింగ్ పోటీలో సిలికాన్ వ్యాలీకి చెందిన టెక్ కంపెనీ విజయం సాధించి, 295 మిలియన్ల భారీ ధరకు వాటాను పొందింది. ఆ తర్వాత మాంచెస్టర్ ఒరిజినల్స్ కోసం తిరిగి బిడ్ వేసిన ఆర్పిజిఎల్ గ్రూప్, తక్కువ ధరకు 49% వాటాను కొనుగోలు చేయగలిగింది.

ఈ ఒప్పందంతో ఆర్పిజిఎల్ గ్రూప్ "ది హండ్రెడ్" టోర్నమెంట్లో వాటాను పొందిన రెండవ ఐపీఎల్ యజమానులుగా నిలిచింది. 2021లో సంజీవ్ గోయెంకా నేతృత్వంలోని ఆర్పిజిఎల్ గ్రూప్, లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీని రూ. 7,090 కోట్లకు కొనుగోలు చేసింది. అనంతరం 2022లో ఎస్ ఏ 20 లీగ్లో "డర్బన్ సూపర్ జెయింట్స్" ఫ్రాంచైజీని కూడా కొనుగోలు చేశారు. మరోవైపు, ఇతర ఐపీఎల్ యజమానులు కూడా "ది హండ్రెడ్" టోర్నమెంట్లో ఆసక్తిని చూపిస్తున్నారు. ముంబై ఇండియన్స్ యజమానులు, రిలయన్స్ ఇండస్ట్రీస్ "ఓవల్ ఇన్విన్సిబుల్స్" ఫ్రాంచైజీని కొనుగోలు చేశారు. అలాగే, సన్రైజర్స్ హైదరాబాద్ యజమానులైన సన్ గ్రూప్ "నార్తర్న్ సూపర్చార్జర్స్", "ట్రెంట్ రాకెట్స్" జట్లపై ఆసక్తి చూపుతోంది. జీఎంఆర్ గ్రూప్ కూడా "సదరన్ బ్రేవ్" జట్టులో వాటాను పొందే అవకాశం ఉంది. ఇటీవల, లాంక్షైర్ కౌంటీ భారతదేశంతో సంబంధాలను బలోపేతం చేసింది. పురుషులు, మహిళల ప్రీ-సీజన్ పర్యటనలు నిర్వహించడంతో పాటు, శ్రేయాస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్, వెంకటేష్ అయ్యర్ వంటి భారతీయ క్రికెటర్లను తమ జట్టులోకి తీసుకుంది. ఈ ఒప్పందం ఆర్పిజిఎల్ గ్రూప్ గ్లోబల్ క్రికెట్ ఫ్రాంచైజీలలో తమ స్థాయిని మరింత పెంచే అవకాశాన్ని కల్పిస్తోంది. ఐపీఎల్, ఎస్ ఏ 20, ఇప్పుడు ది హండ్రెడ్ఇలా ఆర్పిజిఎల్ గ్రూప్ మల్టీనేషనల్ క్రికెట్ లీగ్లలో తమ ప్రభావాన్ని కొనసాగిస్తోంది. ఇది ఇంగ్లండ్, భారత్ మధ్య క్రికెట్ వ్యాపార సంబంధాలకు కొత్త మార్గం చూపించనుంది.

# త్రిష, ధృతిలకు ఘన స్వాగతం

## హైదరాబాద్ కు వచ్చేసిన అండర్-19 క్రికెటర్లు - తల్లిదండ్రులు, కోచ్ లకు కృతజ్ఞతలు



కౌలాలంపూర్లో జరిగిన ఐసిసి మహిళల అండర్ 19 టీ20 ప్రపంచ కప్ నుంచి విజయవంతంగా తిరిగి వచ్చిన భారత మహిళల అండర్-19 క్రికెట్ జట్టుకు హైదరాబాద్లో ఘన స్వాగతం లభించింది. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టోర్నమెంట్ను గెలుచుకున్న భారత జట్టు.. మంగళవారం ఫైనల్లో దక్షిణాఫ్రికాను 9 వికెట్ల తేడాతో ఓడించి వరుసగా రెండోసారి ట్రోఫీని గెలుచుకున్న సంగతి తెలిసిందే. దీంతో భారీ సంఖ్యలో విమానాశ్రయానికి చేరుకున్న అభిమానులు.. భారత అమ్మాయిలకు స్వాగతం పలికారు. ఈ క్రమంలో %ూ% భారత మహిళ క్రికెటర్లు దృథి కేసరి, గొంగడి త్రిష తమ అనుభవాలు పంచుకున్నారు. ముందుగా దృథి కేసరి మాట్లాడుతూ, "మన దేశం అగ్రస్థానంలో ఉందని, రెండుసార్లు ట్రోఫీ గెలిచిన సంగతి తెలిసిందే. నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పటి నుంచి విరాట్ కోహ్లీ నాకు స్ఫూర్తినిచ్చారు. నా కుటుంబం నాకు వెన్నెముక. క్రెడిట్ అంతా నా తల్లిదండ్రులకే చెందుతుంది" అంటూ చెప్పుకొచ్చింది.

ఈ పోటీలో భారత్కు ట్రోఫీ అందించడంలో కీలకంగా మారిన గొంగడి త్రిష.. 44(33) పరుగులతో, ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఈ ఇన్నింగ్స్ భారత్ను విజయ తీరాలకు చేర్చడంలో సహాయం చేసింది. మొత్తంగా టోర్నీలో 309 పరుగులతో ముగించిన త్రిష.. బంతితో ఏడు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ను గెలుచుకుంది.

ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ.. "ఇది నాకు ఒక ప్రత్యేక క్షణం %-% ప్రపంచ కప్ గెలవడం, అది కూడా రెండుసార్లు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ కావడం సంతోషంగా ఉంది. నేను క్రికెట్ ఆడటం మొదలుపెట్టింది నాన్న వల్లే. నా తల్లిదండ్రులు లేకుండా నేను ఇక్కడ లేను. ఈ టైటిల్తోపాటు సెంచరీని కూడా వారికి అంకితం చేయాలనుకుంటున్నాను. భారత క్రికెటర్ మిథాలీ రాజ్ నా ఆదర్శం" అంటూ ఆమె సంతోషం వ్యక్తం చేసింది.

# బ్యాటింగే చేస్తానంటే సరిపోదు

## అభిషేక్ శర్మకు హర్భజన్ వార్నింగ్



ప్రతి బ్యాటర్ కెరీర్లో చెప్పుకోదగ్గ నాక్స్ కొన్ని ఉంటాయి. కెరీర్ ముగిశాక వెనక్కి తిరిగి చూసుకుంటే అవే గుర్తుకొస్తాయి. అయితే అలాంటి ఇన్నింగ్స్ అంత ఈజీగా రావు. కొన్నేళ్ల పాటు ఆడుతూ పోతేనే ఇది సాధ్యం. అయితే కొందరు చిచ్చరపిడుగులు మాత్రం కెరీర్ స్టార్టింగ్లోనే మెమరబుల్ నాక్స్ ఆడి ఆశ్చర్యపరుస్తుంటారు. టీమిండియా యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ అదే పని చేశాడు. ఇంగ్లండ్తో జరిగిన ఐదో టీ20లో అతడు ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 54 బంతుల్లో 135 పరుగుల ఇన్నింగ్స్తో విధ్వంసం సృష్టించాడు. 7 ఫోర్లు, 13 సిక్సులతో ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోశాడు. అలాంటోడిపై దిగ్గజ స్పిన్నర్ హర్భజన్ సీరియస్ అయ్యాడు.ఇంగ్లండ్తో టీ20లో బ్యాటింగ్లో సెంచరీతో వీరవిహారం చేసిన అభిషేక్ శర్మ.. బౌలింగ్లోనూ సత్తా చాటాడు. 1 ఓవర్ వేసి 3 పరుగులు ఇచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. అప్పుడప్పుడు బౌలింగ్ చేసే ఈ లెగ్ స్పిన్నర్ బ్రేక్త్రూలు అందిస్తూ తనలోని స్పిన్ నైపుణ్యాన్ని బయట పెడుతూ వస్తున్నాడు. అయితే ఇదే అంశంపై హర్భజన్ సీరియస్ అయ్యాడు. అభిషేక్ బ్యాటింగ్ మీదే దృష్టి పెడుతున్నాడని.. మరి బౌలింగ్ ఎవరు చేస్తారని ప్రశ్నించాడు భజ్జీ. అతడిలో మంచి లెగ్ స్పిన్నర్ దాగి ఉన్నాడని.. బౌలింగ్ స్కిల్స్ను మెరుగుపర్చుకో అంటూ అభిషేక్కు అతడు వార్నింగ్ ఇచ్చాడు. ఈ విషయంలో గతంలోనూ పలుమార్లు సూచనలు చేసినా అతడు పట్టించుకోలేదని సీరియస్ అయ్యాడు భజ్జీ.

'అభిషేక్ను కలిసిన ప్రతిసారి బౌలింగ్ గురించే మాట్లాడతా. బౌలింగ్ గురించి డిస్కస్ చేద్దామని చెబుతా. ఎందుకంటే అతడిలో మంచి స్పిన్నర్ దాగి ఉన్నాడు. బ్యాటింగ్ అంటే అభిషేక్కు ఎంతో ఇష్టం. బ్యాటర్ కాబట్టి అందుకు సంబంధించిన సాధన ఎలాగూ చేస్తాడు. ఆ విషయంలో అతడు మరింత ఎదుగుతాడు. కానీ బౌలర్గా మాత్రం ఇది సరిపోదు. అతడు చాలా ప్రాక్టీస్ చేయాలి. అతడిలో ఇంకా పరిపక్వత రావాల్సి ఉంది. లెఫ్టార్మ్ స్పిన్నర్గా ఎదిగే క్వాలిటీస్ అతడిలో ఉన్నాయి. అభిషేక్లో కష్టపడేతత్వం ఎక్కువ. అతడు దేనికీ భయపడడు. ఒకవేళ అభిషేక్కు నేనేమైనా సాయం చేయగలనని భావిస్తే దానికి తప్పకుండా సిద్ధమే' అని భజ్జీ చెప్పుకొచ్చాడు.

# టీమిండియా సిబ్బందికి ఘోర అవమానం

## బస్సు దగ్గరే ఆపేసి పోలీసులు రచ్చ!

ఇంగ్లాండ్ తో ఐదు టి-20 ల సిరీస్ ని 4 %-% 1 తేడాతో కైవసం చేసుకున్న టీమిండియా.. ప్రస్తుతం వన్డే సిరీస్ పై కన్నేసింది. మూడు వన్డేల సిరీస్ లో భాగంగా ఫిబ్రవరి 6 గురువారం నాగపూర్ లో తొలి వన్డే జరగనుంది. ఈ సిరీస్ కోసం భారత జట్టు ఆదివారం రోజు రాత్రి నాగపూర్ కి చేరుకుంది. స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, గిల్, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్ సహా పలువురు ప్లేయర్లు నాగపూర్ విమానాశ్రయంలో దిగి.. నేరుగా వారు బస చేస్తున్న హోటల్ కి వెళ్లారు.

అయితే టీమిండియా ఆటగాళ్లు నాగపూర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం లోకి రాగానే.. తమ అభిమాన క్రికెటర్లను చూసేందుకు ఫ్యాన్స్ పెద్ద ఎత్తున గుమిగూడారు. మొదట విరాట్ కోహ్లీ ఏయిర్ పోర్ట్ లో కనిపించగానే ఫ్యాన్స్ కేకలు పెట్టారు. ఆ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ ఎంట్రీ ఇచ్చాడు. అనంతరం ఇతర ఆటగాళ్లు కూడా అక్కడి నుంచి హోటల్ కి చేరుకున్నారు. అయితే హోటల్ కి చేరుకున్న సమయంలో టీమిండియా సిబ్బంది ఒకరికి వింత అనుభవం ఎదురైంది.





టీమిండియా సిబ్బందికి చెందిన ఓ వ్యక్తిని పోలీసులు అభిమానిగా భావించి జట్టు బస చేస్తున్న హోటల్ లోపలికి ప్రవేశించకుండా కొద్దిసేపు నిలిపివేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. టీమిండియా ఆటగాళ్లు, సహాయక సిబ్బంది బస్సు నుంచి దిగి హోటల్లోకి వెళ్లే క్రమంలో.. త్రో డౌన్ స్పెషలిస్ట్ రఘును అభిమానిగా భావించిన పోలీసులు లోపలికి అనుమతించలేదు.

దాంతో అతడు తాను జట్టు సభ్యుడినని పోలీసులను ఒప్పించడానికి ప్రయత్నించాడు. అలా కాసేపు అతడిని నిల్చోబెట్టిన తర్వాత.. తమ తప్పు తెలుసుకున్న నాగపూర్ పోలీసులు రఘు ని హోటల్ లోనికి అనుమతించారు. దీంతో అక్కడే వీడియోలు తీస్తున్న అభిమానులు కాసేపు నవ్వుకున్నారు. ఇక ఈ సిరీస్ లోని మొదటి వన్డే 6వ తేదీన నాగపర్ లో జరిగితే, రెండవ వన్డే 9న కటక్, మూడవ వన్డే 12న అహ్మదాబాద్ లో జరుగుతుంది.

ఇక ఈ సిరీస్ కోసం హర్షిత్ రానా, వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకున్నారు. జోస్ బట్లర్ నాయకత్వంలోని ఇంగ్లాండ్ జట్టు కూడా ఈ సిరీస్ కోసం బలమైన జట్టును ప్రకటించింది. ముఖ్యంగా జో రూట్ వన్డే టీమ్ లోకి తిరిగి వచ్చాడు. ఇక తొడ కండరాల గాయం కారణంగా బెన్ స్టోక్స్ లేకపోవడం ఇంగ్లాండ్ కి కాస్త ఎదురుదెబ్బే. అత్యంత కీలకమైన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ 2025 కి ముందు జరుగుతున్న ఈ సిరీస్ ఇరు జట్లకు మంచి ప్రాక్టీస్ గా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# రోహిత్‌కు షాక్.. సెంట్రల్ కాంట్రాక్ట్ రద్దు ?

గత కొన్ని రోజులుగా టీమిండియాలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా గంభీర్ కోచ్ గా నియామకం అయిన నుంచి టీమిండియా దారుణ ఓటములు ఎదురుచూసింది. అయితే.. ఇలాంటి నేపథ్యంలో%ూ% టీమిండియా సీనియర్లు రంజీ మ్యాచ్ లు ఆడుతున్నారు. అయితే.. ఇక్కడ మరో వివాదం తెరపైకి వచ్చింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ , శ్రేయస్ అయ్యర్ లపై మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. రంజి క్రికెట్ లో వారిద్దరి ప్రదర్శనపై కొన్ని సంచలన కామెంట్స్ చేశాడు. సునీల్ గవాస్కర్ చేసిన కామెంట్లపై రోహిత్ శర్మ కూడా గట్టిగా వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది.

నిజానికి రోహిత్ శర్మ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమయ్యాడు. ఇప్పుడు దేశవాలి క్రికెట్ లోను రాణించలేకపోతున్నాడు. శ్రేయస్ అయ్యర్ కూడా రోహిత్ బాటలోనే పయనిస్తున్నాడు. రోహిత్ రెండు ఇన్నింగ్స్ లో 328 పరుగులు చెయగా%ూ%శ్రేయస్ రెండు ఇన్నింగ్స్ లలో 1117 పరుగులు చేశాడు. జమ్మూ కాశ్మీర్ తో జరిగిన మ్యాచ్ లో బౌలింగ్ కు అనుకూలిస్తున్న పిచ్ పైన ఎటాకింగ్ చేయాలని రోహిత్ శ్రేయస్ ల నిర్ణయాన్ని గవాస్కర్ తీవ్రంగా తప్పుపట్టాడు. లోయర్ ఆర్డర్ ఆటగాళ్లు శార్దూల్ ఠాకూర్ తనుష్ కోటియన్ లను చూసి నేర్చుకోవాలని హెచ్చరించాడు. పైగా టెస్టుల్లో దూకుడు అసలు పనికిరాదని, ఇలా టెస్టుల్లో దూకుడుగా ఆడడం ద్వారా భవిష్యత్తులో టెస్ట్ క్రికెట్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళనను వ్యక్తం చేశాడు.



టెక్నిక్ తో షాట్లు కొట్టాలి. అంతేకానీ ప్రతి బంతిని బౌండరీకి తరలించాలని అనుకోకూడదని ఇద్దరికీ చురకలు అంటించాడు. వారి ఆటను చూస్తే దేశవాలిలో ఆడేందుకు ఇష్టపడినట్టుగా అనిపించలేదని ఇష్టపడలేదని బీసీసీఐ కాంట్రాక్ట్ నుంచి తప్పిస్తుందనే భయంతో రంజి ఆడినట్లుగా కనిపిస్తోంది. గతంలో రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడేందుకు నిరాకరించిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ లను సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి బీసీసీఐ తప్పించిన విషయం తెలిసిందే.

సూర్య

హైదరాబాద్
బుధవారం
5 ఫిబ్రవరి 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# ‘తండేల్’తో పాటు ‘ఒక పథకం ప్రకారం’

స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తమ్ముడు, టాలీవుడ్ హీరో సాయి రామ్ శంకర్ నటించిన కొత్త సినిమా ‘ఒక పథకం ప్రకారం’. మలయాళ డైరెక్టర్ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వం వహించారు. గార్లపాటి రమేష్, వినోద్‌కుమార్ విజయన్ నిర్మించారు. ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతున్న ఈ మూవీలో శృతి సోది, ఆషిమా నర్వాల్, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. ఇందులో సాయి రామ్ శంకర్ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నారు. సినిమా రిలీజ్ సందర్భంగా ఇచ్చిన తాజాగా ఇంటర్వ్యూలో పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నారు సాయిరాం శంకర్. ఆ విశేషాలు తెలుసుకోండి



‘విలన్ ఎవరో ఇంటర్వెల్‌కు చెబితే రూ. 10,000 పట్టుకెళ్ళండి’, ‘పట్టుకుంటే 10 వేలు’ అంటున్నారు. అసలు ఈ ఐడియా ఎవరిది? రెస్పాన్స్ ఎలా ఉంది? దీనికి ముందు ఇంకేమైనా ఆలోచించారా?

రెస్పాన్స్ అయితే అద్భుతంగా ఉంది. సినిమా పేరు, రిలీజ్ అవుతుందన్న విషయం తెలియడానికి ఇది బాగా ఉపయోగపడింది. మొదటి నుంచి ఇదొక్కటే అనుకున్నాం. సినిమా చూశాక మా యూనిట్‌లో కీలక సభ్యులు ‘పట్టుకుంటే పదివేలు’ అని చెప్పడంతో దీన్నే ఫిక్స్ అయ్యాము.

‘ఒక పథకం ప్రకారం’ అంటున్నారు... టైటిల్ జస్టిఫికేషన్ ఏంటి?

‘ఒక పథకం ప్రకారం’ అంటే 80% క్రైమ్ జానర్ కథలకు వాడతాం. ఈ సినిమాలో ఉండే ప్రతి పాత్రకు ఎవరి ప్లానింగ్ వారికి ఉంటుంది. కాబట్టి ‘ఒక పథకం ప్రకారం’ అనే టైటిల్ సెలెక్ట్ చేసుకున్నాం.

దర్శకుడికి ఇదివరకే ఇంటర్నేషనల్ అవార్డు వచ్చింది. ఆయన ఎక్స్‌పీరియన్స్ ఈ సినిమాకు ఎంత వరకు ఉపయోగపడుతుంది?

ఆయన 17 ఏళ్లకే డైరెక్టర్ అయ్యారు. ఆయన నా ఫస్ట్ మూవీ తర్వాత నుంచి నా ఫ్రెండ్. మేం 2005 నుంచి ‘చేద్దాం చేద్దాం’ అనుకున్నాం. అన్నిటి మీద అవగాహన ఉన్న మంచి టెక్నీషియన్. ఆయన దర్శకనిర్మాతగా ఫాహద్ ఫాజిల్ తో రెండు సినిమాలు నిర్మించారు. తెలుగులో అలాగే దర్శక నిర్మాతగా సినిమాలు చేద్దామని చెప్పారు. మా ఇద్దరికీ ఉన్న కామన్ ఫ్రెండ్ వినీత్ ఉన్నారు. వీళ్లిద్దరూ కలిసి తెలుగులో చేద్దాం అనుకున్నపుడు నా పేరును అనుకున్నారు.

సముద్రఖనితో వర్క్ చేశారు కదా. ఏం నేర్చుకున్నారు?

ఆయన ఆల్రెడీ సక్సెస్ ఫుల్ క్యారెక్టర్ ఆర్టిస్ట్, నటుడు. డైరెక్టర్ కి ఏం కావాలో అదే చేస్తారాయన.

ఈ సినిమాలో మీ పాత్ర ఏంటి?

మూవీ 50 సెంటర్స్‌లో రిలీజ్ అవుతుంది. ఇందులో నా పాత్ర క్రిమినల్ లాయర్. నెమ్మదిగా నా క్యారెక్టర్‌లో ఒక్కో షేడ్ బయట పడుతుంది. క్రిమినలా లేకపోతే క్రిమినల్ లాయరా అనిపించేలా ఉంటుంది. అయితే ఈ సినిమాలో నా పాత్ర కోసం వన్ మంత్ ట్రైనింగ్, వర్క్ షాప్స్ కూడా చేశాను.

‘ఒక పథకం ప్రకారం’ విడుదల రోజు ‘తండేల్’ కూడా రిలీజ్ కాబోతోంది. మీరేం అనుకుంటున్నారు?

పోటీ ఏముంది? మేము ‘తండేల్’తో పాటు రిలీజ్ చేయట్లేదు. ‘తండేల్’ పక్కన రిలీజ్ చేస్తున్నాం.

# వీరమల్లుతో పాన్ ఇండియా విజయం :ఎ.ఎం. రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తాను నిర్మిస్తున్న భారీ చిత్రం ‘హరి హర వీరమల్లు’ ఘన విజయం సాధిస్తుందని ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం నమ్మకం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న తన పుట్టినరోజు సందర్భంగా ప్రకటన విడుదల చేసిన ఎ.ఎం. రత్నం, ‘హరి హర వీరమల్లు’తో పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఎ.ఎం.రత్నం సమాజంలో సానుకూలతను వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరితో పాటు మన దేశం, సమాజం మెరుగ్గా ఉండాలని కోరుకుంటారు. గొప్ప అయ్యప్ప భక్తుడైన ఎ.ఎం.రత్నం, 42 సంవత్సరాలుగా స్వామి మాలను ధరిస్తూ శబరిమల యాత్రను కొనసాగిస్తున్నారు. తన వినయం, దాతృత్వం, నిబద్ధత, అంకితభావానికి పేరుగాంచిన ఈ అగ్ర నిర్మాత, భారతీయ సినిమా యొక్క సాంకేతిక విలువలు, ప్రమాణాలను మెరుగుపరచాలని మరియు చిత్ర పరిశ్రమను మెరుగుపరచాలని ఎల్లప్పుడూ కోరుకుంటారు. ఎ.ఎం.రత్నం ప్రస్తుతం జాతీయ సమగ్రత గురించి మాట్లాడే భారీ బడ్జెట్ పీరియడ్ డ్రామా, హరి హర వీర మల్లును నిర్మిస్తున్నారు. పవన్ నటిస్తున్న మొదటి పాన్ ఇండియా సినిమా ఇదే కావడం విశేషం. ఎ.ఎం.రత్నం అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తోన్న ఈ ఎపిక్ యాక్షన్ డ్రామా, పాన్ ఇండియా స్థాయిలో విడుదలై ఘన విజయం సాధిస్తుందని ఎ.ఎం.రత్నం నమ్మకం వ్యక్తం చేశారు.



# వరల్డ్ వైడ్ గా ఫిబ్రవరి 28న ‘శబ్దం’

‘వైశాలి’తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రెస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ ‘శబ్దం’ కోసం చేతులు కలిపారు. 7జి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజా మేకర్స్ ‘శబ్దం’ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఫిబ్రవరి 28, 2025న తెలుగు, తమిళం, కన్నడ హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్ గా ప్రకటించారు. ‘వైశాలి’లో ‘వాటర్’ హారర్ ఎలిమెంట్ తో అందరినీ ఆకట్టు కున్న దర్శకుడు అరివజగన్ ఈ సినిమాలో ‘సౌండ్’ అనే సూపర్ నేచురల్ ఫ్యాక్టర్‌గా ఉపయోగించారు. లక్ష్మీ మీనన్ ఈ సినిమాలో హీరోయిన్. సిమ్రాన్, లైలా, రెడిన్ కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ వంటి ప్రముఖ నటులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. 7జి ఫిల్మ్స్ శివ తమిళ చిత్ర పరిశ్రమలో 225కి పైగా చిత్రాలను పంపిణీ చేసి ద్రౌపతి, రుద్ర తాండవం వంటి చిత్రాలను సహ నిర్మాతగా చేయడం ద్వారా ప్రముఖ స్థానాన్ని కలిగి వుంది. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించడం ద్వారా ఆయన ఇప్పుడు నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఇది ఇప్పటివరకు ఆది కెరీర్‌లో మొదటి భారీ బడ్జెట్ చిత్రం.



# పెద్ద సౌండ్ చేసే ‘భవానీ వార్డ్ 1997’ రాజ్ కందుకూరి



హారర్, సస్పెన్స్, థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ‘భవానీ వార్డ్ 1997’ చిత్రాన్ని జీడీఆర్ మోషన్ పిక్చర్, విభూ మీడియా సమర్పణలో చంద్రకాంత సోలంకి, జీడీ నరసింహా నిర్మించారు. ఈ మూవీకి జీడీ నరసింహా దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో గాయత్రీ గుప్తా, గణేష్ రెడ్డి, పూజా కేంద్రే, సాయిసతీష్, జబర్దస్త్ అప్పారావు, ఈశ్వర్‌బాబు ధూళిపూడి తదితరులు నటించారు. ఈ మూవీ ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో..ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ.. “భవానీ వార్డ్ 1997’ ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను నేనే లాంచ్ చేశారు. సాయి సతీష్ పిలవడం వల్లే నేను ఇక్కడకు వచ్చాను. సినిమా రిలీజ్ టైం దగ్గర పడుతుంటే టీంకు ఓ టెన్షన్ ఉంటుంది. ఈ సినిమాను ఎంతో కష్టపడి చేశారు. అది వీళ్ల మాటల్లోనే అర్థం అవుతోంది. ఇక ఆడియెన్స్ ఇచ్చే రిజల్ట్ కోసం వీరంతా ఎదురుచూస్తున్నారు. వీళ్ల టెన్షన్ పోగొట్టేందుకు, మోరల్ సపోర్ట్ ఇచ్చేందుకు వచ్చాను. కంటెంట్ ఉన్న సినిమాలే ఇప్పుడు ఆడుతున్నాయి. ఈ చిత్రంలో కంటెంట్ ఉందని నేను నమ్ముతున్నాను. నాకు హారర్ చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. చిన్న చిత్రాలే పెద్ద సౌండ్ చేస్తున్నాయి. ఇలాంటి సినిమాలకు మీడియా సపోర్ట్ ఇవ్వాలి. ఫిబ్రవరి 7న రాబోతోన్న ఈ మూవీని అందరూ చూసి సక్సెస్ చేయండి’ అని అన్నారు.

# వెంకట్ పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తోంది ప్రశాంత్ కార్తి

పృథ్వీ దండమూడి, విస్మయ శ్రీ, ప్రశాంత్ కార్తి, శత్రు, ఆడుకాలం నరేన్ ప్రముఖ పాత్రల్లో 24 సినిమా స్ట్రీట్ బ్యానర్ మీద అనుపమ చంద్ర కోడూరి, డా.జి. శరత్ చంద్రా రెడ్డి నిర్మించిన చిత్రం ‘పోతుగడ్డ’. ఈ సినిమాకు రక్ష వీరమ్ దర్శకత్వం వహించారు. రాహుల్ శ్రీవాస్తవ్ కెమెరామెన్‌గా పని చేసిన ఈ చిత్రం ఇటీవలే ఈటీవీ విన్‌లోకి వచ్చింది. ఈ చిత్రానికి ప్రస్తుతం మంచి స్పందన వస్తోంది. వెంకట్ అనే డిఫరెంట్ షేడ్స్ ఉన్న కారెక్టర్‌లో కనిపించిన ప్రశాంత్ కార్తి తన పాత్రకు వస్తోన్న స్పందన పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కెమెరామెన్ రాహుల్ ద్వారా నాకు ఈ సినిమా అవకాశం వచ్చింది. అయితే ఈ చిత్రం కోసం గుబురు గడ్డం, పొడవాటి జుట్టు కావాలని అన్నారు. ఆ లుక్ కోసం ట్రై చేశాం. అయితే మధ్యలో కొన్ని కారణాల వల్ల నేను జుట్టు తీసేయాల్సి వచ్చింది. ఇక ఈ సినిమా ఆఫర్ పోయినట్టే అనుకున్న టైంలో డైరెక్టర్ రక్ష నుంచి కాల్ వచ్చింది. నా ఒరిజినల్ లుక్‌ని చూసి బాగుంది.. ఇదే ఫైనల్ చేద్దామని అన్నారు. అలా నా లుక్ ఇందులో చాలా నేచురల్‌గా కనిపిస్తుంది. పోతుగడ్డ సినిమాలో నా పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.



# ‘తండేల్’ సాంగ్స్ రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ‘తండేల్’. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. ఈ సందర్భంగా దేవిశ్రీ ప్రసాద్ విలేకరుల సమావేశంలో ‘తండేల్’ విశేషాలు పంచుకున్నారు.

‘తండేల్’ పాటలన్నీ చాలా పెద్ద హిట్స్ అయ్యాయి.. పాటలకి వస్తున్న రెస్పాన్స్ చూస్తే ఎలా అనిపిస్తోంది?

చాలా హ్యాపీ అండి. చాలా రోజుల తర్వాత వస్తున్న లవ్ స్టోరీ. బుజ్జితల్లి రిలీజైన వెంటనే ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సుకుమార్ గారు పాట విని నీ ఆల్ టైం టాప్ ఫైవ్ లో ఉంటుదని చెప్పారు. అలాగే శివుని పాట, హైలెస్సో పాటలు గొప్పగా జనాల్లోకి వెళ్ళాయి. ఆడియన్స్ సాంగ్స్ ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు.



లవ్ స్టోరీ అనగానే మీపేరే వినిపిస్తుంటుంది? ఎలా అనిపిస్తుంది?

బిగినింగ్ లో చేసిన నువ్వు వస్తావంటే నేనొద్దంటానా?, వర్షం, ఆర్య, 100% లవ్ లాంటి లవ్ స్టొరీస్ తో పాటు శంకర్ దాదా, మాస్ లాంటి కమర్షియల్ సినిమాలుకు కూడా అంతే అద్భుతమైన రెస్పాన్స్ ఆడియన్స్ నుంచి వచ్చింది. ఎలాంటి సినిమా అయినా చేయగలననే పేరు రావడం, అందులో లవ్ స్టోరిస్ కి నేనైతే బావుంటనని అందరూ భావించడం గాడ్ బ్లెస్సింగ్ గా భావిస్తాను. ప్రేమ కథలు ఎవర్ గ్రీన్. అందరూ రిలేట్ చేసుకునేలా వుంటాయి. ప్రేమ పాటలు ఎక్కువ కాలం నిలబడతాయి.

బన్నీకి ఇప్పటికీ ఓ కోరిక వుంది. ఆరుకి ఆరు లవ్ సాంగ్స్ వుండే లవ్ స్టోరీ చేయాలని. మొన్న ఓ పేపర్ మీద గుర్తుపెట్టుకో మనం అలాంటి సినిమా చేద్దామని రాసిచ్చారు. (నవ్వుతూ) ‘తండేల్’ మ్యూజిక్ కి దేవికి ఫిక్స్ అయిపోమని బన్నీ ముందే అరవింద్ అంకుల్ తో చెప్పారు.

సముద్రం బ్యాక్ డ్రాప్ లో మీరు చేసిన ఉప్పెన పెద్ద హిట్. ‘తండేల్’ లో కూడా సముద్రం బ్యాక్ డ్రాప్ వుంది. కథ విషయంలో ఎలాంటి డిఫరెన్స్ వుంటుంది ?

నాకు కంప్లీట్ రస్టిక్ ఫోక్ స్టోరీ వున్న సినిమా చేయలనే వుండేది. ఆ కోరిక రంగస్థలంతో తీరింది. అందులో పాటలన్నీ జానపద మూలల్లో నుంచి చేసినట్లుగా వుంటుంది. మళ్ళీ అలాంటి ఫోక్ టచ్ వున్న సినిమా ఉప్పెన. అయితే అందులో కంపోజిషన్ కాస్త సూఫీ స్టయిల్, క్లాస్ మిక్స్ చేసినట్లుగా వుంటుంది. కథలు పరంగా రెండిటికి పొంతనలేదు. ‘తండేల్’ కూడా అంతే. ఇది ప్యూర్ లవ్ స్టోరీ. పాకిస్తాన్ సరిహద్దులలో చిక్కుకున్న మన మత్స్యకారుల కథ. రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా రాసుకున్న కథ. ఇప్పటికే మూడు పాటలు విన్నారు. రాబోయే పాటలు కూడా అద్భుతంగా వుంటాయి. నేపథ్య సంగీతం కూడా చాలా ఫ్రెష్ గా వుంటుంది.

ఈ సినిమాలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన అంశాలు ఏమిటి ?

డైరెక్టర్ చందూ గ్రేట్ విజన్ తో సినిమా తీశాడు. చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశాడు. చైతు గారు ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. ఆయన ట్రాన్స్ఫర్మేషన్, పెర్ఫార్మెన్స్ చాలా సర్ ప్రైజింగ్ గా వుంటుంది. ఎమోషన్స్ చాలా అద్భుతంగా పండించారు. కొత్త నాగచైతన్యని చూడబోతున్నారు. సాయి పల్లవి అద్భుతమైన నటి. ఇందులో కూడా సాయి పల్లవి పెర్ఫార్మెన్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంటుంది. కళ్ళతో కూడా పెర్ఫార్మెన్స్ ఇచ్చారు, ఈ ఇద్దరి కెమిస్ట్రీ అదిరిపోయింది. సెకండ్ హాఫ్ లో వచ్చే ఓ సీక్వెన్స్ చాలా అద్భుతంగా వుంటుంది. అది బిగ్ స్క్రీన్ పై చూడాల్సిందే. ఇందులో చాల మంచి యాక్షన్ , బొట్ సీక్వెన్స్ లు వున్నాయి. ఫైట్ సీక్వెన్స్ లు చాలా బాగా తీశారు. నిర్మాత బన్నీ వాసు , అరవింద్ అంకుల్ చాలా గ్రాండ్ గా సినిమా తీశారు.

# ముగ్గురు భామల మధ్య యశ్







రాక్‌స్టార్ యశ్ ఈ పేరు తెలియని వారుండరు. ప్రస్తుతం ఆయన గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో భారీ కాన్వాయ్‌పై టాక్సిక్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇప్పటికే రిలీజ్ అయిన యశ్ లుక్ ప్రతీది అంచనాలు పెంచేస్తుంది. కియారా అద్వానీ, నయనతార లాంటి స్టార్ హీరోయిన్లు నటిస్తున్నారు. ఇప్పటికే మూడు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. తాజాగా సినిమాకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వైరల్ అవుతుంది. బెంగుళూరులో నాల్గవ షెడ్యూల్ కూడా మొదలైనట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ తో నయనతార, హ్యూమాఖురేషీ, తారా సుతారియా సెట్స్ లోకి అడుగు పెట్టారట. ముగ్గురిపై కొన్ని కాంబినేషన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారట. అయితే వాళ్ల ముగ్గురి మధ్యలో యశ్ ఉన్నాడా? లేడా? అన్నది తెలియాల్సి ఉంది. అలాగే ఇదే షెడ్యూల్ లో యశ్ సహా ప్రధాన తారగణంపై మరికొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. నయన్, ఖురేషీ, తార మధ్య వచ్చే ఈ సన్నివేశాలు ఎంతో స్టైలిష్ గా ఉంటాయట. ఇక్కడే మరో క్లారిటీ కూడా వస్తుంది. ఈ సినిమాలో కరీనా కపూర్ కూడా నటిస్తుందనే ప్రచారంలో ఉంది. కానీ హ్యూమా ఖురేషీ ఎంటర్ అయిన నేపథ్యంలో కరీనా చిత్రంలో లేనట్లే కనిపిస్తోంది. వాస్తవానికి కరీనా పేరే ముందుగా తెరపైకి వచ్చింది. కానీ పారితోషికం విషయంలో పొంతన కుదరకపోవడంతో ఆమె తప్పుకుందనే ప్రచారం జరిగింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044